# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 27, అక్టోబర్, 2022 16 పేజీలు




## రామప్పను సందర్శించిన చైనా దేశస్థులు



16లో..

## ఇన్‌ఫార్మర్‌లపై

డీజీపీ మన్యం పర్యటించినప్పుడల్లా ఇన్‌ఫార్మర్‌ల పేరుతో హత్యలు

# తుపాకీ గురి?





2 లో..

- తుపాకీ తూటాలకు బలైన గిరిజన యువకుడు
- సరిహద్దు గ్రామాలలో అలజడి సృష్టించిన మావోయిస్టులు
- ఉలిక్కిపడిన ఛత్తీస్‌ఘడ్, తెలంగాణ రాష్ట్రాల ప్రజలు
- కుటుంబ పోషకుడి మృతితో వీధిన పడిన కుటుంబం
- మావోల తుపాకులకు ఏడాదిలో ఇద్దరు గిరిజనులు బలి

తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రల సరిహద్దు గ్రామాలలో మళ్ళీ మావోయిస్టులు అలజడి సృష్టించారు. అమాయకమైన గిరిజన యువకులను ఇన్‌ఫార్మర్‌లు అని తుపాకీ గురి పెట్టి కాల్చిన సంఘటన రెండు రాష్ట్రలలో సంచలనం అయింది. ఇన్‌ఫార్మర్‌లు అని ఇంటి నుండి పట్టుకుని వెళ్ళి గ్రామానికి సమీపంలో పంటపొలాల దగ్గర తుపాకీతో కాల్చి చంపి ఇన్‌ఫార్మర్‌గా వ్యవహరించాడని ప్రకటించడం మావోయిస్టులు చర్యలు సమాజంలో ఏ మాత్రం బాగాలేకుండా ఉన్నాయని గిరిజనులు మండిపడుతున్నారు.

తాడ్వాయి, ప్రభాతవార్త :

## వెలిగిన ఆకాశ దీపాలు



భక్తులతో కిటకిటలాడిన శైవక్షేత్రాలు

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

2 లో..

## పడకేసిన పల్లె ప్రగతి



2 లో..

నిధులు లేక సతమతమవుతున్న జీపీలు

తలలు పట్టుకుంటున్న సర్పంచ్‌లు

గ్రామాల్లో లోపిస్తున్న పారిశుద్ధ్యం పనులు

ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం

## ఆర్‌టీసీ ఆదాయం పెంచేందుకు చర్యలు



జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

16లో..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:

ఆర్‌టీసీ ఆదాయం పెంచేందుకు తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో ఆర్‌టీసీ ఆదాయం పెంచేందుకు చేపట్టవలసిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

## ప్రమాదమని తెలిసినా

# పట్టించుకోని ట్రాన్స్‌కో

వెంకటాపూర్, ప్రభాతవార్త :

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రమాదం జరిగి ప్రాణాలు పోయే పరిస్థితి నెలకొంది. ప్రాణాపాయం అని తెలిసినా అధికారులు పట్టించుకోకపోవడం పట్ల గ్రామస్థులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. వివరాలలోకి వెళితే లక్ష్మీదేవిపేట గ్రామంలోని బుడిగజంగాల కాలనీలో వెంకటాపూర్, చెల్పూర్ ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ప్రక్కన గల ఒకే పోల్ పై రెండు ఫీడర్‌లు వెళుతున్నాయి. ఈ రెండు ఫీడర్ల వైర్లు అతి సమీపంలో ఉండటంతో ఏ క్షణాన ప్రమాదం జరుగుతుందోనని కాలనీ వాసులు బిక్కు బిక్కు మంటున్నారు.



16లో..

# ఇన్‌ఫార్మర్‌లపై తుపాకీ గురి?

(మొదటి పేజీ తరువాయి..)

ఆదివాసీ సంఘాలు ఆరోపిస్తున్నాయి. డీజీపీ ములుగు జిల్లాలోని సరిహద్దు ప్రాంతాలు వెంకటాపురం, చర్ల, పూసుగుప్ప, భద్రాద్రికొత్తగూడెం ప్రాంతాలలో పర్యటించి వెళ్ళిన విషయం విధితమే. రెండు రోజులకే ఇన్‌ఫార్మర్ అంటూ ఆదివాసీ యువకుడిపై మావోయిస్టులు విరుచుకుపడ్డారు. వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామానికి చెందిన మాడూరి భీమేశ్వరరావు అనే వ్యాపారిని గత ఏడాది ఇన్‌ఫార్మర్ అంటూ కాల్చి చంపిన సంఘటన జరిగింది. తాజాగా సరిహద్దు ప్రాంతమైన ఆలుబాక గ్రామానికి చెందిన జాడి బసంత్‌ను ఇంటి నుండి తీసుకుని వెళ్ళి గ్రామానికి సమీపంలో గల పంటపొలాల వద్ద కాల్చి చంపారు. అక్టోబర్ 22న 2020లో వెంకటాపురంకు చెందిన భీమేశ్వరరావును కాల్చి చంపెను. 2022 అక్టోబర్‌లో జాడి బసంత్‌ను ఇన్‌ఫార్మర్ నెపంతో కాల్చి చంపడం అన్ని గ్రామాలలో భయాంధోళన చోటు చేసుకుంది.

**-సరిహద్దు గ్రామాలలో భయం .. భయం ..**

గోదావరి నది తీరం వెంబడి ములుగు జిల్లాలోని ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు ప్రాంతాలలో భయం .. భయం నెలకొంది. రాత్రి సమయంలో ఎవరింటికి వచ్చి ఎవరిని నిద్ర నుండి లేపి అన్నలు తీసుకుని వెళ్ళి చంపుతారో అనే భయాందోళన నెలకొంది. బిక్కుబిక్కుమంటున్నారు. రోజులు గడుపుతూ వెళ్ళదీస్తున్నారు. ఏడాది లోపలే గోదావరి సరిహద్దులో ఓ వ్యాపారిని, మరొక యువకుడిని కాల్చి చంపడం జరిగింది. దీంతో రాత్రి అయితే మగవాళ్ళు వెళ్ళాలంటేనే భయపడుతున్నారు.



ఫైల్ ఫోటో

**ఉలిక్కి పడిన ఏజెన్సీ జిల్లాలు**

సరిహద్దు గ్రామాల ప్రజలకు భయాందోళనతో ఉలిక్కిపడ్డారు. దీనికి తోడుగా ఈ సంఘటన రెండు రాష్ట్రాలలోని జిల్లాలలో తెలియడంతో ప్రకంపనలు జరిగాయి. ఇటీవల నెల రోజుల క్రితం ఆరుగురు మావోయిస్టులు వైద్యం కోసం వచ్చి వరంగల్ నగరంలో పట్టుబడడం సంచలనం అయ్యింది. ఇదిలా ఉండగా నాటకీయ పక్కీలో వచ్చిన మావోయిస్టులు అనారోగ్యంతో ఉండి లొంగిపోయేందుకే వచ్చారనే సందేహాలు వ్యక్తమయ్యాయి. కానీ ఈ క్రమంలో పోలీసులకు పట్టుబడడం అనుమానాలకు తావిచ్చింది. ఈ సంఘటన మావోయిస్టులకు జీర్ణించుకోలేకపోయింది. ఇన్‌ఫార్మర్‌ను హతమార్చడంతో ఏజెన్సీలోని ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో ప్రజలు భయంతో బిక్కు బిక్కు మంటున్నారు.

# వెలిగిన ఆకాశ దీపాలు

**పరకాల- ప్రభాతవార్త**

ఎంతో విశిష్టత కలిగిన కార్తీక మాసం బుదవారం నుంచి ప్రారంభం కావడంతో ఆలయాలు సందడిగా మారాయి. ఆధ్యాత్మికపరంగా కార్తీక మాసం పరమ శివుడికి అత్యంత ప్రీతికరమైంది. కావడంతో భక్తులు దేవదేవుడికి పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. దీంతో పరకాల పట్టణం శివనామ స్మరణతో మారుమోగింది. కార్తీక మాసంలోనే ఒక వైపు భక్తి పర్వశం, మరో వైపు వన భోజనాలతో విందు, వినోదాల్లో మునిగి తేలడం ఈ మాసం ప్రత్యేకత. ఈ మాసంలో దాదాపుగా ప్రతి ఇంట్లో నోములతో పాటు సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలను జరుపుకుంటున్నారు. ఈ నెల 26 నుంచి ప్రారంభమైన కార్తీక మాసం నవంబర్ 24వ తేది వరకు ఉంటుంది. కార్తీక మాసం మొదటి రోజైన బుదవారం పట్టణంలోని ప్రముఖ ఆలయాన్ని భక్తులతో కిటకిటలాడాయి. పట్టణ వాసులు తెల్లవారు జామునే మంగళ స్నానాలు ఆచరించి తమ ఇష్టా దైవాలను సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా శైవ దేవాలయాలకు భక్తులు పోటెత్తారు. కార్తీక మాసం ప్రారంభ రోజున గోపూజ, ఆకాశ దీపారంభం, కార్తీక స్నానారంభమవుతుంది. ఈ మాసంలో పరమశివుడిని అత్యంత భక్తి శ్రద్దలతో పూజించడంతో పాటు అన్ని శివాలయాల్లో ప్రత్యేక పూజలు, గోత్ర నామంపై అర్చనలు, అభిషేకాలు, నిర్వహిస్తారు. మహాశివరాత్రి తర్వాత మహేశ్వరుడు ప్రత్యేక పూజలు అందుకునేది ఈ కార్తీక మాసంలోనే. కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తారు. క్షీర సారగ మధనంలో ముందుగా వెలువడిన హాలాహలాన్ని (విషాన్ని) సేవించి తన గొంతులో దాచుకోవడంతో ఆ ప్రభావానికి అస్వస్థకు గురైన పరమేశ్వరుడు అగ్ని దేవుడి సహకారంతో కార్తీక మాసంలో పౌర్ణమి రోజున కొలుకోకున్నట్లు పురాణ గాథల్లో చెప్పబడింది. దీంతో కార్తీక మాసంలో అత్యంత పవిత్రమైన రోజుగా కార్తీక పౌర్ణమిని భావిస్తారు. ఈ సంవత్సరం కార్తీక పౌర్ణమి వచ్చే నెల 8న రాభోతుంది. పౌర్ణమి చంద్రుడి నిండు వెన్నెల్లో కార్తీక దీపాల వెలుగులు మరింత శోభాయమానంగా ఉంటుంది. ఆ రోజు రాత్రి. ఈ రోజు దీపాల వెలుగుల్లో పూర్తిగా నిన్న దీపావళిని తలిపస్తుంటుంది. పౌర్ణమి రోజున మహిళలంతా ఉపవాస దీక్షల్లో ఉండి రాత్రికి కార్తీక దీపం వెలిగిస్తారు. కొంత మంది మహిళలు తమ ఇళ ్లల్లోనే కార్తీక దీపాలు వెలిగిస్తే మరికొందరు నదీ, పుణ్య తీర్థాలు, దేవాలయాల ప్రాంగణాలు, పుష్కరిణుల వద్ద 101 మొదల్కొని లక్షా కొవ్వత్తులతో దీపారాధనలు చేస్తుంటారు. అంతేకాకుండా పరమశివుడి కృపను పొందేందుకు ఈ రోజు తమ శక్తి మేరకు ధాన ధర్మాలను సైతం చేస్తుంటారు.



# తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికలు తయారు చేయాలి



**ముున్సిపాలిటీల్లో నత్తనడకన సమీకృత మార్కెట్ల నిర్మాణాలు**

**ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్**

**కొత్తగూడెం, అక్టోబర్ 26 – ప్రభాతవార్త:**

రానున్న వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పట్టణ ప్రగతి కార్యక్రమాలపై ఆయన సమీక్షించారు. రానున్న వేసవిలో మున్సిపాలిటీల్లో మంచినీటి సమస్య రాకుండా చూడాలని, మున్సిపాలిటీల్లో ప్రధానంగా మంచినీరు, విద్యుత్, రహదారులు నిర్వహన బావుండాలని చెప్పారు. మంచినీటి సమస్య ఏర్పడుతున్న ప్రాంతాల్లో సమస్య నివారణకు చేపట్టాల్సిన చర్యలపై ఇప్పటి నుంచే కార్యాచరణ తయారు చేసి అమలు చేయాలని అన్నారు. వైకుంఠధామాలు, సమీకృత మార్కెట్లు నిర్మానాలు నత్తనడకన సాగుతున్నాయని, కోట్ల విలువ చేసే పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు ఐదుగురు కూలీలతో పనులు చేపిస్తుంటే ఈ పనులు ఎప్పటికి పూర్తవుతాయని ప్రజారోగ్య ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వివరణ నిర్మాణాల్లో జాప్యానికి వివరణ తెలియజేయాలని ఈఈకి, డీఈకి షోకాజ్ నరోటీసులు జారీ చేయాలన్నారు. ఏడాది పాటు పనులు సాగతీస్తున్నారని, పర్యవేక్షణ కొరవడినట్లు చెప్పారు. కాంట్రాక్టర్ ఇంత నిర్లక్ష్యంగా పనులు చేస్తుంటే ఎందుకు మీలో చలనం రావడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కొత్తగూడెం, ఇల్లెందు మున్సిపల్ చైర్మన్లు సీతాలక్ష్మీ, వెంకటేశ్వర్లు, కొత్తగూడెం మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి అర్జున్, మున్సిపల్ కమిషనర్లు నవీన్, శ్రీకాంత్, అంకుషావలి, మాధవి, మున్సిపల్ డీఈలు, ఏఈలు, డీపీవోలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

# పడకేసిన పల్లె ప్రగతి

**ప్రభాతవార్త ప్రతినిధి వరంగల్ :**

గ్రామాల్లో పల్లె ప్రగతి పడకేసింది. నిధులు లేమితో గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య పనులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నెలలుగా నిధుల కొరతతో సర్పంచ్‌లు పనులు చేయించేందుకు అవస్థలు పడుతున్నారు. గతంలో పల్లె ప్రగతి పథకంలో చేసిన పనులకు నెలల తరబడి బిల్లులు రాక సర్పంచ్‌లు ఇబ్బందులు పడ్డారు. ప్రతి నెల మంజూరు చేసే ఆర్థిక సంఘం నిధులు అందుబాటులో లేకపోవడంతో పల్లె ప్రగతి పై ప్రభావం చూపుతోంది. గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించి, ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధుల ఖర్చులో పారదర్శకత పాటించేలా నేరుగా పంచాయతీ ఖాతాల్లోకి జమ చేయాలని చర్యలకు పునుకుంది. దీంతో పంచాయతీలకు ప్రత్యేక బ్యాంక్ ఖాతాలు తీశారు. నాలుగు నెలలుగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం లోపించడం,రెండు ప్రభుత్వాల నుంచి పైసలు జమ కాకపోవడంతో గ్రామ పంచాయతీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. దీంతో కార్మికులకు అందజేసే జీతాలు పంపిణీ చేయలేని పరిస్థితితో పంచాయతీలు ఉన్నాయి. అదేవిధంగా తాగు నీటి సరఫరా, మురికి కాల్వల శుభ్రం, ట్రాక్టర్ డీజిల్‌తో పాటు నిర్వహణ భారం లాంటి పనులతో గ్రామ పంచాయతీలు సతమతమవుతున్నాయి. అదేవిధంగా చిన్న గ్రామ పంచాయతీల్లో నిధులు లేక పరిస్థితి మరింత దయనీయంగా మారింది.చిన్న గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం మంజూరు చేసే నిధులతో పాలన చేస్తుండగా, మరే ఇతర మార్గాలతో నిధులు వచ్చే పరిస్థితి లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. పారిశుద్ధ్యం పనులు కాస్త కొన్ని గ్రామాల్లో ప్రజలే స్వచ్ఛందంగా చేసుకోవడం విశేషం. ఇప్పటికైనా గ్రామాల్లో నెలకొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకోని వెంటనే నిధులు విడుదల చేయాలని ఆయా గ్రామాల సర్పంచ్‌లు కోరుతున్నారు.

# అయిల్‌ఫాం రైతులకు ఐదు కోట్ల నిధులు

**-బిందుసేద్య పథకాల కొరకు మంజూరు**

**-అంతర పంటల మొక్కల నిర్వహణ**

**-రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ**

**-నెరవేరనున్న నూరుశాతం లక్ష్యం**

**రఘునాథపాలెం, అక్టోబర్ 26 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అయిల్‌ఫాం సాగు చేస్తున్న రైతులను ప్రొత్సహించాలనే ఉద్ధేశ్యంతో ఈ ఏడాది భారీగా నిధులు మంజూరు చేసింది.ఈ పంటపై ఆసక్తి చూపుతున్న సన్న, చిన్నకారు రైతుల లక్ష్యం నెరవేరాలనే లక్ష్యంతో ప్రభుత్వం, అధికార యంత్రాంగం, శాస్త్రవేత్తల సమన్వయంతో వారిని చైతన్యపరుస్తున్నారు. జిల్లా ఉద్యానవనశాఖ, జిల్లా వ్యవసాయశాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఆయిల్‌ఫాం సాగు, బిందు సేద్య పథకాల కొరకు నిధుల మంజూరు కేటాయింపు జరిగింది. ప్రభుత్వ ఆదేశాలతో ఇక నుండి జిల్లాలో ఈ రెండు శాఖల చొరవతో ఈ పథకాలు ముందుకు తీసుకువెళ్లాలనే దిశగా రైతులను చైతన్యపరిచి పథకాల అమలు కొరకు క్షేత్రస్థాయిలో పర్యటించి పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెళుకువలపై దృష్టి సారించారు. ఖమ్మం జిల్లాకు అయిల్‌ఫాం సాగు చేస్తున్న రైతులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం రూ. 5 కోట్ల నిధులను విడుదల చేసింది. ఈ నిధులను త్వరలో ప్రభుత్వం నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. ఇప్పటికే అయిల్‌ఫాం పంటలపై దృష్టి మళ్లించిన అన్నదాతలు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో కొత్తగా దరఖాస్తు చేసుకునే రైతులకు కూడా వెసులుబాటు కల్పించింది. ఈ పథకంలో భాగంగా బిందు సేద్యం పరిరకాలు అయిల్‌ఫాం మొక్కలకు సైతం ప్రభుత్వం నిధులను సిద్ధం చేసింది. అయిల్ ఫాం మొక్కలకు, అంతర పంటలకు మొక్కల నిర్వహణ, బిందు సేద్య పరికరాలకు సైతం ఈ ఐదు కోట్ల నిధుల నుండి రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఆసక్తి ఉన్నటువంటి రైతులు ఉద్యానవన,వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించి పంటల సాగువైపు మొగ్గుచూపాల్సి ఉంది. జిల్లాలో ఈ సంవత్సరం ఈ రెండు పంటల లక్ష్యం 12,100 ఎకరాలుగా నిర్ణయించారు. ఇప్పటి వరకు 3323 ఎకరాల్లో 699 మంది రైతులు ఆయిల్‌ఫాం మొక్కలు నాటారు. ఉద్యానవన, వ్యవసాయశాఖల అధికారుల సమన్వయంతో నూరు శాతం లక్ష్యం నెరవేరనుంది. ఈ మేరకు జిల్లా ఉద్యానవనశాఖ అధికారిణి జి.అనసూయ, జిల్లా వ్యవసాయశాఖ అధికారిణి ఎం. విజయనిర్మల, ఖమ్మం డివిజన్ సహాయ సంచాలకులు జి. సందీప్‌కుమార్ అయిల్‌ఫాం సాగుకు సంబంధించిన నిధుల విడుదల, బిందు సేద్య పథకాల అమలు, రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ కానున్న నిధులు, రాయితీ తీరు తెన్నులను వివరించారు.



## అమృతండాలో పత్తి దగ్ధం

చెన్నారావుపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త



విద్యుత్ షాట్ సరూ ్యట్‌తో పత్తి దగ్ధమైన సంఘటన మండలం లోని అమృతండా గ్రామంలో బుదవారం నెల కొంది. స్థానికుల కథనం మేరకు తండాకు చెందిన బోడ శాంతి ఇంట్లో పత్తిని నిల్వ చేశార న్నారు. ఈ క్రమంలో ప్రమాదవ శాత్తు షాట్ సర్యూ్యట్ జరిగి సుమారు రెండు క్వింటాళ్ల పత్తి పూర్తిగా కాలిపోయిందన్నారు. దీని విలువ రూపాయలు 20వేలు ఉంటుందన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంట ఇలా మంటల్లో కాలిపోవడంతో బాదిత కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపించింది.

## పీడీఎస్ బియ్యం పట్టివేత

రఘునాథపల్లి, అక్టోబరు 26, ప్రభాతవార్త:



రఘునాథపల్లి మండలంలోని వెల్ది గ్రామ శివారులోని అక్రమంగా తరలిస్తున్న 20క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టుకున్నట్లు ఎస్ఐ వీరేందర్ తెలిపారు. బుధవారం అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్‌రైస్ రవాణా జరుగుతుందని, పక్కాసమాచారం మేరకు 20క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం రవాణా చేస్తున్న ట్రాలీని స్వాధీనం చేసుకుని గుగులోతు సురేష్, మాలోతు వినోద్‌లపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ వీరేందర్ తెలిపారు.

## ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

చిన్నగూడూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ద వహించాలని ప్రాథమిక వైద్యారోగ్య అధికారి కర్ణాకర్ అన్నారు. బుధవారం మండలంలోని ఉగ్గంపల్లి ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రంలో నాన్ కమ్యూనికబుల్ డిసీస్‌కి సంబంధించిన కిట్స్ మరియు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30సంవత్సరాలు పైబడినవారు బిపి,షుగర్ పరీక్షలు చేయించుకొని వ్యాధి మొదటి దశలోనే తగ్గించుకునే విధంగా చూసుకోవాలన్నారు. టిబి సోకినవారు తుమ్మినా, దగ్గినా ముఖానికి మాస్కు ధరించాలని, వారు ఉమ్మినప్పుడు ఒక డబ్బాలో గాని లేదంటే ఇసుక ఉంచిన డబ్బాలో గాని ఉమ్మివేయాలని ఆవిధంగా చేయడం వలన రోగం ఒకరి నుండి మరొకరికి సోకదని, కుటుంబ సభ్యులందరూ ఆరోగ్యంగా ఉండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, రాధాకుమారి, ఏఎన్ఎం భారతి, ఆశావర్కర్లు నిర్మల, జ్యోతి, సైదమ్మ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసోత్సవాలు ప్రారంభం

### -అరటి, గుమ్మడి, బంతిపూలకు భలే గిరాకీ

పరకాల- ప్రభాతవార్త

కార్తీక మాసం నెల రోజుల పాటు అరటి, గుమ్మడి, పూలకు భలే డిమాండ్ ఉంటుంది. దీపావళి పండుగ ప్రారంభం నుంచి వ్యాపారస్తులు దుకాణాలల్లో నెల రోజుల పాటు లక్ష్మీదేవి పూజలు చేయడంలో వాటికి గిరాకీ రోజు రోజుకు పెరుగుతుంది. కిలో బంతి పూలు రూ.50నుంచి రూ. 100లకు , రెండు అరటి చెట్లు రూ.100 నుంచి రూ. 150 వరకు, గుమ్మడికాయ రూ.100 నుంచి రూ. 150 వరకు వ్యాపారస్తులు విక్రయిస్తున్నారు. దీపావళి పండుగ ముందు నుంచే వ్యాపారస్తులు అన్ని సిద్ధం చేస్తారు. కొంత మంది వ్యాపారస్తులు అరటి చెట్లను నరికి మార్కెట్‌కు తరళిస్తారు. ఇది కొంత మందికి ఉపాధి కూడా ఇస్తుందని చెప్పవచ్చు. బుదవారం పట్టణంతో కొంత మంది గుమ్మడి, బంతి పూలు విక్రయించారు.

## బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి

చెన్నారావుపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త



ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని పాపయ్యపేట గ్రామంలో నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మురహరి కిషోర్ అనే వ్యక్తి పని నిమిత్తం నర్సంపేటకు వెళుతున్నారన్నారు. మార్గమధ్యలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి క్రిందపడిపోయాడన్నారు. దీంతో తలకు భలమైన గాయం తగలడంతో చికిత్స నిమిత్తం ఎంజిఎంకు తరళించారన్నారు. చికిత్స పొందుతూనే ఆరోగ్యం విషమించి మృతిచెందాడన్నారు. కాగా కిషోర్ మృతిపట్ల కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతుడి సోదరుడు అయిన విఠల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం తరళించి విచారణ చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## అంకిరెడ్డి గూడెంలో జోరుగా కాంగ్రెస్ నాయకుల ప్రచారం

స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 26, ప్రభాతవార్త:



మునుగోడు బై ఎలక్షన్‌లో భాగంగా పీసీసీ సభ్యురాలు కాంగ్రెస్ పార్టీ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర ఆదేశాల మేరకు మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి గెలుపుకోసం జనగామ జిల్లా కాంగ్రెస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా బుధవారం చౌటుప్పల్ మండలం అంకిరెడ్డి గూడెం, జిల్లేడుగూడెంలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి చేతి గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ వారి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లానాయకులు మేకల నరేందర్, మండలపార్టీ అధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి, కోళ్లరవిగౌడ్, అల్లిబిల్లి కృష్ణ, ఎంపీటీసీ పేర్ని రవి, కురుమ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లూరు పృధ్వి, గ్రామపార్టీ అధ్యక్షుడు శంకర్, రాకేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

### పట్టపగలు ఇంటి తాళాలు

## పగలగొట్టి చోరి

### ఆరు తులాల బంగారం, 70 తులాల వెండి 50వేల నగదు ఎత్తుకెళ్లిన దొంగలు

రాయపర్తి, అక్టోబర్ 26, ప్రభాతవార్త



మండలంలోని మొరిపిరాల గ్రామానికి చెందిన గుత్తి సోమయ్య ఇంట్లో ఎవరు లేని సమయంలో తాళాలు పగులగొట్టి బీరువాలో దాచిపెట్టిన నగలు కొంత నగదు, దొంగిలించారు. కుటుంబీకులంతా సుమారు 11గంటల సమయంలో వ్యవసాయ పనుల నిమిత్తం ఇంటికి తాళం వేసి తాళం చెయ్యి ఓ చోట పెట్టి బావుల వద్దకు వెళ్లారు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఇంటికి తిరిగి చేరుకొని చూడగా తాళాలు తీసి పగలగొట్టి బీరువా తెరిచి ఉన్నాయి. బీరువాలో దాచి ఉంచిన ఆరుతులాల బంగారం, 70 తులాల వెండి, 50వేల నగదు దొంగిలించడంతో కుటుంబ సభ్యులు లభోదిభోమని మొత్తుకుంటున్నారు. దొంగలా లేక తెలిసిన వారు దొంగలించి ఉంటారా తేలాల్సి ఉంది.

# నేరాలు-దారుణాలు

## దుగ్గొండి పోలీస్టేషన్‌లో ఓపెన్ హౌస్

దుగ్గొండి, అక్టోబర్ 26, ప్రభాతవార్త



మండల కేంద్రం స్థానిక పోలీస్టేషన్‌లో పోలీసుల అమరవీరుల సందర్భంగా ఓపెన్ హౌస్ బుధవారం నిర్వహించారు. ఆదర్శవాణి విద్యానికేతన్ విద్యార్థులకు స్థానిక ఎస్ఐ నవీన్‌కుమార్ కేసులను ఎలా నమోదు చేయాలి చట్టాలపై విద్యార్థులకు వివరించారు. పోలీసులు ఎలా విధులు నిర్వహించాలి. సెట్ ఫోన్ ఎలా మాట్లాడాలో విద్యార్థులకు తెలిపారు. కంప్యూటర్‌లో ఫిర్యాదును ఏవిధంగా నమోదు చేయాలి పలు అంశాలపై వివరించారు. పోలీస్టేషన్‌లో రికార్డుల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యుగేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాధవశాత్తు వ్యక్తి మృతి

నర్సంపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త



ప్రమాధవశాత్తు బల్లాపై నుండి పడి ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన పట్టణంలోని సర్వాపురంలో బుదవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జెట్టబోయిన వీరస్వామి అనే చేపల వృత్తిదారుడు తెల్లవారు జామున నిద్రలేస్తున్న క్రమంలో నిద్రమత్తులో బల్లాపై నుండి క్రింద పడి మొకానికి తీవ్ర గాయమై విపరీతంగా రక్తస్రావం కావడంతో మృతిచెందినట్లు వారు పేర్కొన్నారు.

## తహసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నేతలు

రాయపర్తి, అక్టోబర్ 26, ప్రభాతవార్త



వర్ధన్నపేట మండలం తహసీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రవీంద్రారెడ్డిని బుధవారం వరంగల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు నరుకుడు వెంకటయ్య కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గుజ్జ రవీందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పోషల వెంకన్నగౌడ్, మైనార్టీ సెల్ మండల అద్యక్షులు మహమ్మద్ అక్బర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ బలర్ల సతీష్, రామవరం గ్రామ పార్టీ అధ్యక్షులు వల్లాల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన టిఆర్ఎస్ యువనాయకుడు సంజయ్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 88మంది కళా ్యణలక్ష్మి లబ్దిదారులకు రూ.88,01,208విలువ గల చెక్కులను టిఆర్ఎస్ యువ నాయకుడు, ఎమ్మెల్యే తనయుడు డా.కల్వకుంట్ల సంజయ్ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా.కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెళ్ళిల్లు తల్లిదండ్రులకు భారం కావద్దనే సిఎం కెసిఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతున్నారాని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, వైస్‌చైర్మెన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరకాల వార్త

## అన్నదానం పుణ్యకార్యం

**మున్సిపల్ చైర్మన్ సోద అనిత రామకృష్ణ**



పరకాల, అక్టోబర్ 26, ప్రభాతవార్త

అన్నదానం పుణ్యకార్యమని, అన్ని ధానాల్లో కెల్ల అన్నదానం గొప్పదని పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ అన్నారు. పట్టణంలోని భవాని కుంకుమేశ్వరస్వామి ఆలయం ఆవరణలో కార్తీక మాసం పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా బుధవారం మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ బండి రాణి సదానందం దంపతుల చేతుల మీదుగా అన్నదాన ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మన్ సోదా అనిత రామకృష్ణ హాజరై మాట్లాడుతూ కార్తీకమాసంలో చిన్నదానం చేసిన పుణ్యం లభిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావన పెంపొందించుకోవాలని అన్నారు. దేవాలయాలు మానసిక శక్తి కేంద్రాలని దైవ దర్శనంతో శారీరక మానసిక సమస్యలు తగ్గి ప్రశాంతత లభిస్తుందన్నారు. మనిషిలో ఆధ్యాత్మిక శక్తి పెరిగితే మానసిక శక్తులు జాగృతం అవుతాయన్నారు. నేడు కంప్యూటర్ యుగంలో మనుషులు అన్ని మరిచిపోతున్నారని కనీసం దైవ చింతన కోసం సమయం కేటాయించలేక పోతున్నారని, ఆ దోరణి మారాలని కోరారు. ఎన్ని ఒత్తిళ్ల ఉన్న ఆధ్యాత్మిక చింతనతోనే ఉపశమనం లభిస్తుందనే విషయాన్ని మరువరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు గొర్రె స్రవంతి రాజు, దామెర మొగిళి, నల్లెల జ్యోతి అనిల్‌కుమార్, పసుల లావణ్య రమేష్, మార్క ఉమాదేవి రఘుపతిగౌడ్, చందుపట్ల సుజాత సాయి తిరుపతిరెడ్డి, కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు, పూజారి కోమాళ్లపల్లి సంతోష్‌కుమార్‌శర్మ, దేవాలయ కమిటీ సభ్యులు బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను, పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి, వార్డుఅధ్యక్షులు బండివెంకటేష్, ఏరుకొండఅవినాష్ పాల్గొన్నారు.

## తహశీల్దార్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలు



రాయపర్తి, అక్టోబర్ 26, ప్రభాతవార్త

వర్దన్నపేట మండలం తహసీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రవీంద్రారెడ్డిని బుధవారం వరంగల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు నరుకుడు వెంకటయ్య కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గుజ్జ రవీందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పోషల వెంకన్నగౌడ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మహమ్మద్ అక్బర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ బల్లర్ల సతీష్, రామవరం గ్రామ పార్టీ అధ్యక్షులు వల్లాల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసోత్సవాలు ప్రారంభం

**-అరటి, గుమ్మడి, బంతిపూలకు భలే గిరాకీ**



పరకాల- ప్రభాతవార్త

కార్తీక మాసం నెల రోజుల పాటు అరటి, గుమ్మడి, పూలకు భలే డిమాండ్ ఉంటుంది. దీపావళి పండుగ ప్రారంభం నుంచి వ్యాపారస్తులు దుకాణాలల్లో నెల రోజుల పాటు లక్ష్మీదేవి పూజలు చేయడంలో వాటికి గిరాకీ రోజు రోజుకు పెరుగుతుంది. కిలో బంతి పూలు రూ.50నుంచి రూ. 100లకు , రెండు అరటి చెట్లు రూ.100 నుంచి రూ. 150 వరకు, గుమ్మడికాయ రూ.100 నుంచి రూ. 150 వరకు వ్యాపారస్తులు విక్రయిస్తున్నారు. దీపావళి పండుగ ముందు నుంచే వ్యాపారస్తులు అన్ని సిద్ధం చేస్తారు. కొంత మంది వ్యాపారస్తులు అరటి చెట్లను నరికి మార్కెట్‌కు తరలిస్తారు. ఇది కొంత మందికి ఉపాధి కూడా ఇస్తుందని చెప్పవచ్చు. బుదవారం పట్టణంలో కొంత మంది గుమ్మడి, బంతి పూలు విక్రయించారు.

## రక్తదానం చేసిన ఎస్ఐ బండారి రాజు



రాయపర్తి, అక్టోబర్ 26, ప్రభాతవార్త

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వర్ధన్నపేట మండల కేంద్రంలోని లక్ష్మీగార్డెన్‌లో బుధవారం రాయపర్తి పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో రాయపర్తి ఎస్ఐ బండారి రాజు పాల్గొని రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క యువకుడు రక్తదానం చేయాలని ఆపదలో ఉన్న వారిని ఆదుకునేలా ఉండాలని ఆయన అన్నారు. అనంతరం డిసిపి సీతారాం చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏసీపీ శ్రీనివాసరావు, సీఐ సదన్‌కుమార్, వర్ధన్నపేట ఎస్ఐ రామారావు, కానిస్టేబుల్ తుల్ల సంపత్, బండారు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## టిఎంపిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా బోడ రాములుమాదిగ

రాయపర్తి, అక్టోబర్ 26, ప్రభాతవార్త



తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి(టిఎంపిఎస్) రాష్ట్ర అధికార ప్రతినిధిగా బోడ రాములు మాదిగను నియమించినట్లు తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గారే వెంకటేష్ మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రకుమార్‌మాదిగ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాపయ్యపల్లి గ్రామానికి చెందిన మాదిగ ఉద్యమకారుడు బోడ రాములును మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

## టిఎస్ మోడల్ స్కూల్‌లో కామర్స్ బోధనకు ఆహ్వానం

పర్వతగిరి, అక్టోబర్ 26, ప్రభాతవార్త

టిఎస్ మోడల్ స్కూల్ పర్వతగిరిలో కామర్స్ బోధించుటకై ఎంకామ్, బీఈడీ విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు తమ తమ సంబంధిత సర్టిఫికెట్లతో 28న శుక్రవారం పాఠశాలలో ఇంటర్వ్యూకు హాజరై ఇంగ్లీషుమీడియంలో డెమో ఇవ్వవల్సిందిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఒక ప్రకటనలో తెలిపారు.

## పరకాలలో అక్రమ లేఅవుట్లు... మున్సిపాలిటి ఆదాయానికి గండి

**4వ వార్డు కౌన్సిలర్ దేవునూరి రమ్యకృష్ణ**

పరకాల, అక్టోబర్ 26, ప్రభాతవార్త



పరకాల పట్టణంలో అక్రమ లే అవుట్లనుతొలగించి, అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ 4వ వార్డు కౌన్సిలర్ దేవనూరి రమ్యకృష్ణ మేఘనాథ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మున్సిపల్ కమీషనర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం రమ్యకృష్ణ మాట్లాడుతూ పట్టణంలోని ఎల్‌ఐసి కార్యాలయం ఎదుట సర్వే నెంబర్ 690, 696, 758, 753లలో అక్రమ లే అవుట్లను తొలగించేలా చర్యలుతీసుకోవాలని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన లేదని ఆరోపించారు. అక్రమార్కులకు అధికారులు అండగా ఉంటున్నారనడానికి ఇదే నిదర్శనమని విమర్శించారు. అనమతులు లేకుండా పట్టణంలో అక్రమ వెంచర్లను ఏర్పాటు చేసి మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొడుతున్నారని మండిపడ్డారు. మున్సిపల్ కమీషనర్ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పేపర్లపై వెంచర్ చూపిస్తూ వినియోగదారులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

## రోళ్లకల్ ఆర్డీఎఫ్‌ను సందర్శించిన ఇన్వర్ టీం



పర్వతగిరి, అక్టోబర్ 26, ప్రభాతవార్త

పర్వతగిరి మండలం రోళ్లకల్‌లోని ఆర్డీఎఫ్ పాఠశాలను బుధవారం హైదరాబాద్ టీం సందర్శించారు. ఉదయం వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాదరంగా ఆహ్వానించారు. గత పదిసంవత్సరాల నుండి పాఠశాల, విద్యార్థుల విద్య కోసం అనేక మౌళిక సదుపాయాలు కల్పిస్తూ వారి విద్యాభివృద్ధికి తోడ్పడుతున్నారన్నారు. మిస్టర్ రూడీ వైస్ ప్రెసిడెంట్ గ్లోబల్ ప్రాజెక్ట్ మేనేజర్ ఇన్వర్, మిస్టర్ సాయి రెడ్డి, నేహ, కిరణ్ అడ్డాల వారి బృందం విద్యార్థులతో ఒక రోజు మమేకమై, ఆడి పాడుతూ విద్యార్థులకు కావలసిన ఆట సామాగ్రి, సైన్స్ ల్యాబ్‌కి సంబందించిన సైన్స్ పరికరాలు అందించడం జరిగింది. విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారికి భవిష్యత్‌లో మరిన్ని సదుపాయాలు కల్పిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంఛార్జీ రాచకొండ అశోకచారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల విద్యాప్రమాణాలను పెంచాలి



రాయపర్తి, అక్టోబర్ 26, ప్రభాతవార్త

తరగతి గదిలో వెనుకబాటులో ఉన్న విద్యార్థుల యొక్క విద్యా ప్రమాణాలను పెంచి వారి ఉజ్వల భవిష్యత్‌ను తీర్చిదిద్దాలని డీఈవో వాసంతి అన్నారు. రాయపర్తి మండలంలోని మైలారం కాంప్లెక్స్ పరిధిలో గల జడ్పీహెచ్‌హెస్ మైలారం, పిఎస్ మైలారం పాఠశాలలను డీసీఈబీ సెక్రటరీ మండల నోడల్ ఆఫీసర్ కృష్ణమూర్తి సందర్శించారు. విద్యార్థుల యొక్క సమ్మెటివ్ వన్ పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులను సంసిద్ధులను చేయాలని కోరారు. పదో తరగతి విద్యార్థుల తరగతి గదిని పర్యవేక్షించి ఉపాధ్యాయులు చెప్పిన మెలకువలను పాటించి ఇప్పటినుండే ఉత్తమ ఫలితాల కోసం జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు పౌష్టికరంగా, రుచికరంగా భోజనాన్ని అందించాలన్నారు. పాఠశాలల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శేఖర్, కుమారస్వామి, ఉపాధ్యాయులు, మాధవి, సుధాకరచారి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల ఆకాంక్షలపై మేధావుల చర్చ



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

తెలంగాణ ప్రజల ఆకాంక్షలపై మేధావుల చర్చా కార్యక్రమం తెలంగాణ ప్రజల ఆకాంక్షలు ప్రభుత్వ అభివృద్ధి నమూనా అనే అంశంపై తెలంగాణ ఉద్యమకారుల వేదిక ఆధ్వర్యలో చర్చ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ తెలియజేశారు. ఈ చర్య కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు ఎనిమిది సంవత్సరాల కాలంలో ప్రభుత్వ విధానాలు ప్రభుత్వం ప్రతిపాధిస్తున్న అభివృద్ధి నమూనాపై వక్తలు ప్రసంగిస్తారని తెలియజేశారు. ఈ మేధావుల చర్చ కార్యక్రమంలో ప్రొఫేసర్ హం ˇగోపాల్, ప్రొఫేసర్ శివలింగ ప్రసాద్, ప్రొఫేసర్ తౌటమ్ శ్రీనివాస్, వివిధ అంశాలపై మాట్లాడుతున్నారని తెలియజేశారు. అక్టోబర్ 28వ తేది శుక్రవారం హన్మకొండ హరిత కాకతీయ హోటల్‌లో సాయంత్రం మూడు గంటల నుంచి ఈ చర్చ కార్యక్రమం ప్రారంభమవుతుంది కాబట్టి తెలంగాణ ఉద్యమకారులు యువత విద్యార్థులు, ప్రజా సంఘాల సమాజిక సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# భారత్ జోడో యాత్ర సీడీనీ ఆవిష్కరించిన టిపిసిసి అధ్యక్షులు



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

భారత్ జోడో యాత్రపై నాయిని రాజేందర్‌రెడ్డి రూపొందించిన పాట సీడీని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. తెలంగాణలో భారత్ జోడో యాత్ర జరుగుతున్న సందర్భంగా బుదవారం మునుగోడు మండలం కొంపల్లి క్యాంప్ కార్యాలయంలో హనుమకొండ, వరంగల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి రూపొందించిన నూతన పాట సీడీనీ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమక్షంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మీడాయ ముందు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయిని రాజేందర్, కార్పొరేటర్ తోట వెంకన్న, టిపిసిసి కార్యదర్శి మహ్మద్ అయూబ్, హన్మకొండ జిల్లా ఎస్ డిపార్ట్మంట్ చైర్మన్ పెరుమాండ్ల రామకృష్ణ, టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శి మహ్మద్ మస్తాక్, నెహాల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహమ్మద్ అంకూష్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అలువాల కార్తిక్, నాయకులు సాయిరాంయాదవ్, మహమ్మద్ రహమతుల్ల, అరుణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేద రైతులకు పోడు భూ పట్టాలు ఇవ్వాలి



**శాయంపేట, అక్టోబరు 26, ప్రభాతవార్త:**

అర్హులైన పేద రైతులకు పోడు భూ పట్టాలు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ జిల్లానాయకులు దేవయ్య, సుమన్ డిమాండ్ చేశారు. దళిత సంఘాల కార్యకర్తల సమావేశంలో దళిత సంఘాల నాయకులు ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు అరకిల్ల దేవయ్య, బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగ్గం సుమన్ మాట్లాడుతూ తెలంగాణ జిల్లాలో పోడు భూములు కొట్టుకుంటున్న ప్రతీ వ్యక్తికి నాలుగు ఎకరాల భూమి ఇచ్చ అదేవిధంగా రెండు ఎడ్లు ఇచ్చి ఒక బోరువేసి ఆ కటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. ప్రతీ ఒక్కరికి ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ అనకుండా అర్హులైన పేదలకు తప్పకుండా భూమి ఇవ్వాలన్నారు. సీఎం కేసీఆర్ ఇస్తానన్న మూడు ఎకరాల భూమి ఇప్పటికైనా బడుగు బలహీనవర్గాల వారికి తప్పకుండా ఇవ్వాలన్నారు. ఈసందర్భంగా స్థానిక ఎమ్మెల్యే, చైర్‌పర్సన్ చొరవ తీసుకుని రైతులందరిని పిలిచి శాయంపేట మండలంలో సమావేశం ఏర్పాటుచేసి తక్షణమే వారికి భూమిపట్టా పాసుబుక్ ఇచ్చి ప్రభుత్వం నుంచి లోన్ ఇచ్చి వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. పోడుభూములను అర్హులైన చుట్టుపక్కల గ్రామాలలో ఉన్న నిరుపేదలకు అందించాలన్నారు. లేనియెడల రాష్ట్రంలోని సబ్బండ వర్గాలను ఏకం చేసుకుని ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్కెర ముఖేష్ పాల్గొన్నారు.

# ఎస్ఐ, కానిస్టేబుల్ నిరుద్యోగులకు న్యాయం చేయాలి




**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 26, ప్రభాతవార్త:**

ఎస్ఐ, కానిస్టేబుల్ నిరుద్యోగులకు న్యాయం చేయాలని కేయూ బీసీ విద్యార్థిసంఘం ఇన్‌చార్జి నాగరాజు ఆధ్వర్యంలో కేయూ మొదటి గేట్‌వద్ద నిరసన తెలియచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఏడులక్షల మంది నిరుద్యోగులు రాసిన పోలీస్ ఎస్ఐ, కానిస్టేబుల్ రాత రీక్షలు ఫలితాలు ప్రకటించారు. ఇందులో చాలా అవకతవకలు జరిగినవి అని, ముఖ్యంగా తప్పుడు ప్రశ్నలు ఇవ్వడం జరిగిందని అలాగే మల్టిపుల్ ప్రశ్నలు ఇవ్వడం జరిగిందని దీని మూలంగానే చాలా తక్కువ 1:2రిజల్ట్ వచ్చిందని, గ్రూప్1 పరీక్షలో 1.50నిష్పత్తి చొప్పున ఫలితాలు ఇస్తారు కానీ కానిస్టేబుల్‌కు 1:12ఇచ్చారని కానిస్టేబుల్‌కు కనీసం 50శాతం ఫలితాలు తీస్తే ఎక్కువ శరీర ధారుద్యంగల అభ్యర్థులు లభిస్తారని ప్రస్తుతం ఫలితాలలో జరిగిన అవకతవకలను సమగ్రంగా పరిశీలించి తగు చర్యలు తీసుకోని పోలీస్ నిరుద్యోగులకు న్యాయం చేయాలని, తప్పుగా ఇచ్చిన 22 ప్రశ్నలకు 22మార్కులు ఇవ్వాలని, మార్కులపరంగా క్వాలిఫై అయినటువంటి ఎస్సీ,ఎస్టీ 40, బీసీ 50, ఓసీ 60పైగా మార్కులు వచ్చినా ప్రకటించిన ఫలితాలలో నెంబర్ లేదు. వీరందరి ఓఎంఆర్ రివాల్యువేషన్ చేయాలని, మల్టీపుల్ ఆన్సర్స్ ఉన్న ప్రశ్నలు అన్నిటిని తొలగించి మార్కులు కలపాలని ప్రతీ అభ్యర్థి మార్క్స లిస్ట్ రిలీజ్ చేయాలని, కేయూ బీసీ విద్యార్థిసంఘం డిమాండ్ చేయడం జరిగింది. కార్యక్రమంలోఅశోక్, మహేశ్, శివ, సురేష్, అనిల్ పాల్గొన్నారు.

# తహశీల్దార్ ఎదుట బైండోవర్

**కమాన్‌పూర్, ప్రభాతవార్త.**

కమాన్‌పూర్ మండలంలో స్క్రాప్ దుకాణ దారులను, పాత స్క్రాప్ దొంగతనం చేసిన నేరస్తులను ఏడుగురు వ్యక్తులను మండల తహశీల్దార్ ముందు బైండోవర్ చేసిననట్లు కమాన్‌పూర్ ఎస్ఐ షేక్ మస్తాన్ తెలిపారు. ఎవరైనా అక్రమంగా ఇనుప సామాన్లను దొంగతనం చేసి,కాపర్ తీగలను దొంగతనం చేసి వారిపై కఠినమైన చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు.




# ఆర్ట్స్ కళాశాలలో పర్యావరణ పరిశుభ్రత

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 26, ప్రభాతవార్త:**



పర్యావరణ పరిశుభ్రతలో భాగంగా బుధవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థులు కళాశాలలోని రసాయనశాస్త్రం, క్రీడా మైదాన ప్రాంతంలో పేరుకపోయిన చెత్తాచెదారాన్ని తీసివేసి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతోపాటు చెత్తాచెదారాన్ని తీసివేశారు. ఈసందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ హనుమంతు మాట్లాడుతూ ఆరోగ్యానికి ప్రధానంగా పర్యావరణం ఎంతగానో అవసరమని, ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నినాదంతో కళాశాలలో వివిధ విభాగాల చుట్టూ పేరుకపోయిన చెత్తాచెదారాన్ని, అంతర్ ఆఫ్ మొక్కలను తొలగించారు. కళాశాలలో విద్యతోపాటు సామాజిక సేవను అలవర్చుకునే విధంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పర్యావరణ పరిశుభ్రత కార్యక్రమంలో పాలుపంచుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగం అధికారులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ చందులాల్, డాక్టర్ శ్రీనివాస్‌తోపాటు రెండువందలమంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ అవినీతి తేల్చేందుకే శర్మిలమ్మ పాదయాత్ర

## 28న ఉమ్మడి జిల్లాకు పాదయాత్ర

**కమాన్‌పూర్, ప్రభాతవార్త.**




తెలంగాణ రాష్ట్రంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా కొనసాగుతున్న ప్రజా ప్రస్థానం పాదయాత్ర ఈ నెల 28న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోకి ప్రవేశించనుందని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ నగేష్ తెలిపారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగిత్యాల జిల్లా బాదన్ కుర్తి బ్రిడ్జీ వద్ద మొదటి అడుగును శర్మిలమ్మ మోపనున్నారని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, టిఆర్ఎస్ పార్టీ అవినీతిని బట్టబయలు చేసేందుకు మహా ప్రస్థానం పాదయాత్ర చేపట్టడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి జిమ్మిబాబు, పెద్దపల్లి నియోజక వర్గ ఇన్‌ఛార్జి లక్ష్మినారాయణ, జిల్లా నాయకులు కొమ్ము రాజయ్య యాదవ్, చిప్పకుర్తి శంకర్, మాదాసు పవన్ సాయి గౌడ్, చిలుక ఆనంద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులున్నారు.




## నిర్లక్ష్యం వహిస్తున్న ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి



నర్సంపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త

విద్యార్థుల మధ్య తలెత్తుతున్న పలు వివాధాలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రిన్సిపాల్‌పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ఎబిఎస్‌ఎఫ్, పీడీఎస్‌యు నాయకులు బొల్ల నరేష్, గుర్రం అజయ్‌లు డిమాండ్ చేశారు. ఎబీఎస్‌ఎఫ్, పీడీఎస్‌యు ఆధ్వర్యంలో పరకాల(బాయ్స్) సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులకు విద్యార్థుల మధ్య గొడవ సంఘటనపై వరంగల్ జిల్లా రీజనల్ కోఆర్డినేటర్(ఆర్సీవో) విద్యారాణికి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రిన్సిపాల్ అందుబాటులో లేకపోవడం వల్లనే విద్యార్థులు గొడవలు పడుతున్నారని అన్నారు. గొడవ జరిగిందని విద్యార్థుల తల్లిదండ్రులు చెప్పినప్పటికి కూడా ప్రిన్సిపాల్ సంఘటన జరిగిన సమయంలో లేకపోవడంతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు ఫోన్ చేసినా కూడా పట్టించుకోకపోవడం ఇది నేటి సమాజంలో షెడ్యూల్ కులాల విద్యార్థుల పట్ల పై అధికారుల వివక్షత కావున సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఈ సంఘటనపై న్యాయ విచారణ చేపట్టి ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాల్సిందిగా కోరారు. అదేవిధంగా గురుకుల పాఠశాల మంచినీటి సౌకర్యం, గురుకుల పాఠశాలలో హెల్త్ క్యాంప్ నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయవల్సిందిగా కోరారు.

## నర్సంపేట పోలీస్టేషన్‌లో ఓపెన్‌హౌస్




నర్సంపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా బుధవారం నర్సంపేట పోలీస్టేషన్‌లో ఓపెన్‌హౌస్ కార్యక్రమం నిర్వహించినట్లు సిఐ తెలిపారు. ఇందులో భాగంగా పోలీస్ అమరవీరుల త్యాగాలను వారికి తెలియ జేస్తూ, పోలీస్ స్టేషన్ యొక్క పని విధానం ఎలా ఉంటుందో వారికి వివరించారు.

## ఓపెన్ హౌస్ కార్యక్రమం

గంభీరావుపేట, ప్రభాతవార్త

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఎస్‌ఐ మహేష్ ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారురు. ఈ సందర్భంగా జడ్పీహెచ్‌ఎస్ బాలికల, బాలుర పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లో రిసెప్షన్, లాకప్, ఆయుధాలు, ఎఫ్‌ఐఆర్ నమోదు నుండి చార్జీషీట్ చేసే వరకు ఎలా చేయాలో వివరించారు. ఆపద సమయంలో డయల్ 100 ఎలా కాల్ చేయాలో డెమో కాల్ చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ మహేష్, హెడ్ మాస్టర్‌లు గంగారాం, బాల ఎల్లయ్య, ఉపాధ్యాయులు మల్లికార్జున్, ఏఎస్‌ఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ జన గణన చేపట్టాలి



నెక్కొండ, అక్టోబర్ 26, ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ జనగణన చేపట్టాలని ఎంసిపిఐయు వరంగల్ జిల్లా కార్యదర్శి గోనె కుమారస్వామి డిమాండ్ చేశారు. ఓంకార్ 14వ వర్ధంతి నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోదుడు అసెంబ్లీ టైగర్ ఓంకార్ ఆయన చనిపోయి 14 సంవత్సరాలు అయినా వారి యొక్క ఆశయాలు చాలా గొప్పవని ఆయన అన్నారు. ఓంకార్ అసోంబ్లీలో నిత్యం ప్రజా సమస్యలపైన మాట్లాడేవారని అన్నారు. బీసీ జన గణ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాలని అన్నారు. దేశంలో నూటికి 90 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ప్రజలకు రిజర్వేషన్ ప్రకారం సామాజిక న్యాయం ప్రజలకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గాజుల వెంకటయ్య, సొల్లేటి సీతారాములు, జిల్లా కమిటీ సభ్యులు జల్లి బుచ్చయ్య, అల్లి సాహెబ్, మేకల యాదగిరి, కందిక యాకయ్య, గడ్డమీది సాంబయ్య పాల్గొన్నారు.

## పోలీస్టేషనలో ఓపెన్ హౌజ్ కార్యక్రమం




చెన్నారావుపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త

చెన్నారావుపేట పోలీస్టేషన్‌లో బుదవారం ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహించారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఎస్ఐ తోట మహేందర్ ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ నిర్వహించి ప్రభుత్వ పాఠశాల కస్తూర్బా గాంధీ విద్యార్థులకు పోలీస్ సేవలపై అవగాహన కల్పించారు. స్టేషన్ నిర్వాహణ సిబ్బంది పనితీరు, ఆయుదాల వినియోగం వంటి పలు అంశాలపై వారికి వివరించారు. పోలీసు వృత్తిలో ఇబ్బందులను ఎలా ఎదుర్కోవాలి శాంతి భద్రతల పర్యవేక్షణ వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు.

### రౌడీషీటర్లకు కౌన్సిలింగ్....

కాగా పలువురు రౌడీ షీటర్లకు స్థానిక పోలీస్టేషన్‌లో కౌన్సిలింగ్ చేపట్టారు. ఈ మేరకు నర్సంపేట ఏసీపీ ఏ.సంపత్‌రావు, నెక్కొండ సిఐ హతిరామ్‌ల ఆధ్వర్యంలో రౌడీషీటర్లకు పలు విషయాలపైన సూచించారు. గతాన్ని వీడి సన్మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. సత్ ప్రవర్తన కలిగి ఉండి గొడవలకు దూరంగా ఉండాలన్నారు. లేని పక్షంలో జీవితంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడుకు పాదయాత్ర...

ముస్తాబాద్, ప్రభాతవార్త

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం రెడ్డిపేట్ గ్రామానికి చెందిన తిరుపతి టిఆర్ఎస్ పార్టీపై కేసీఆర్ కేటిఆర్‌పై ఉన్న అభిమానంతో మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రచారంతో పాటు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపు ఉత్సవాల్లో పాల్గొనడానికి రెడ్డిపేట్ నుండి పాదయాత్రగా బయలుదేరి సోమవారం రాత్రి 9 గంటల సమయంలో ముస్తాబాద్ మండల కేంద్రానికి చేరుకోగా మండలంలోని టిఆర్ఎస్ పార్టీ నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ ఈ పాదయాత్రకు మద్దతు తెలిపి ముస్తాబాద్‌లో రాత్రి భోజనంతో పాటు వసతిని ఏర్పాటు చేసిన ఎంపీపీ జనగామ శరత్‌రావుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. మునుగోడు ఎలక్షన్ ప్రచారం ముగిసేలోగా అక్కడికి చేరుకుంటానని టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు త్సవాల్లో పాలుపంచుకుంటానని ధీమా వ్యక్తం చేశారు.

## తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



ఖానాపురం, అక్టోబర్ 26, ప్రభాతవార్త

అన్ని పాఠశాలల్లో తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీఈవో వాసంతి అన్నారు. తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా ఎంపిపిఎస్ బుదరావుపేట పాఠశాలను పరిశీలించారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థుల సమార్థ్యాలు, భోదనను, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తొలిమెట్టు కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని తరగతిలో వెనుకబడిన విద్యార్థులను కొలమానంగా ముందుకు తీసుకువచ్చి వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంవో సారయ్య, ఎంఎన్‌వో మాంగ్య, పాఠశాల హెచ్‌ఎం పద్మావతి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రవీంద్రచారి, సుమలత, రామయ్య, రాజ్‌కుమార్, అరుణ, ఆర్‌పిలు, భాస్కర్, రమేష్‌లు తదితరులు పాల్గొన్నారు.

## పలు పాఠశాలలను సందర్శించిన నోడల్ అధికారి



చెనా్నరావుపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త

మండల నోడల్ అధికారి సృజన్‌తేజా బుధవారం మండలంలోని పలు పాఠశాలలను సందర్శించారు. ఈ మేరకు స్థానిక చెన్నారావుపేట, లింగగిరి, జల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి తనిఖీలు చేపట్టారు. ఆయా పాఠశాలల్లో రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. అలాగే మధ్యాహ్న భోజన నిర్వాహణ ఎలా ఉందో తెలుసుకున్నారు. అలాగే పాఠశాలల్లో చేపట్టిన మన ఊరు మనబడి అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి మాట్లాడుతూ ఉపాధ్యాయులు తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. విద్యార్థులకు యూనిఫామ్స్ వెంటనే అందివ్వాలని సూచించారు. వీటితో పాటే విద్యార్థులకు మెరుగైన వసతులు అందుబాటులో ఉండేలా చూడాలని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రజిని, మల్లయ్య, మదుసుధన్, ఈర్య, సిఆర్‌పి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు ఎన్నికల ప్రచారంలో మండల కాంగ్రెస్ నాయకులు

గంభీరావుపేట, ప్రభాతవార్త



మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. బుధవారం మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా చండూర్ మండలం కొండాపూర్ గ్రామంలో కేకేతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు హమీద్, సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, లచ్చయ్య, నర్సింలు తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

## కలవర పెడుతున్న కంటి కలక...!!!

**-- కళ్ళకు వ్యాపిస్తున్న కంటి కలక వైరస్**

**-- ఇళ్ళకే పరిమితమవుతున్న జనం**

*మల్యాల, ప్రభాత వార్త:*

ఇప్పటి దాకా సీజనల్ వ్యాధులు ప్రతి ఇంట జ్వరాల బారిన పడిన బాధితులు, డెంగ్యూ కేసులు వంటి వ్యాధులకు తోడు తాజాగా కంటి కలక వైరస్ ప్రజల్ని కలవరపెడుతుంది. కంటి కలక వల్ల కళ్ళు ఎర్రబడి కంటి రెప్పలు తెరవకుండా వాపుతో పాటు జ్వరం వంటి లక్షణాలతో పలువురు ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. మల్యాల మండలంలో పలు గ్రామాలలో వైరస్ బారిన పడి కంటి కలక వల్ల బాధితులు పల్లెల్లో ప్రైవేట్ వైద్యులను ఆశ్రయిస్తున్నారు. ప్రతి గ్రామంలో సుమారు 10 నుండి 20 మందికి పైగానే ఈ వైరస్ బారిన పడడంతో వారి వల్ల ఇతరులకు కూడా వైరస్ సోకి కంటి కలకల వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున పలువురు ఆందోళన చెంతున్నారు. ఇప్పటికే అనేక మంది బయట తిరగడంతో మరింత వ్యాప్తి చెందడం ఫలితంగా కండ్ల కలక వల్ల అనేక మంది ఇబ్బందుల పాలు అవుతున్నారని సమాచారం, కాగా వాతావరణం మార్పులు మూలంగా చలితో పాటు దుమ్ముతో వైరస్ మరింత వేగంగా వ్యాప్తి చెందుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే జలుబు, జ్వరాలు, డెంగ్యూ వ్యాధులతో అనేక మంది ఆసుపత్రుల చుట్టూ తిరుగుతుండగా మళ్ళీ కంటి కలకల వైరస్ ఆందోళన కలిగిస్తోంది. కళ్ళకు చూపిన ఈ వైరస్ వల్ల కంటిచూపు తో పాటు వైరస్ లక్షణాల వల్ల జ్వరం, తల నొప్పితో పాటు కళ్ళ వాపు, నీరు కారడం వంటి సమస్యల వల్ల రోగులు తమకు తోచిన విధంగా వైద్యం చేసుకోవడం వల్ల ఈ వ్యాధి సకాలంలో నివారణ కావడం లేదన్న అభిప్రాయం కూడా ఉంది. కంటికి గాలి, దుమ్ముతో వచ్చే వైరస్ సోకకుండా కళ్ళజోడుతో సురక్షితంగా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని వైద్యులు అంటున్నారు. ఈ వ్యాధి బారిన పడ్డ వారు కొందరు చికిత్స పొందుతూ ఇంటికి పరిమితం అయిపోతున్నారు. అంతేకాకుండా ఒకరి వల్ల ఒకరికి వైరస్ వల్ల వ్యాపించే ఈ కంటి కలక పలు కుటుంబాల్లో కలవరపెడుతుంది. ఈ వ్యాధి బారిన పడ్డవారు వెంటనే వైద్యులను సంప్రదించి వారి సలహాలు, చికిత్సను వెంటనే ప్రారంభించితే వ్యాధి వ్యాప్తి చెందకుండా ఉంటుందని, అందువల్ల ప్రభుత్వం యంత్రాంగం ఇప్పటికైనా కంటి కలక వైరస్ విస్తృతంగా వ్యాప్తి చెందక ముందే సహాయక వైద్య చర్యలను చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.




## 28న వెంకటాపూర్ మండల సర్వసభ్య సమావేశం

*వెంకటాపూర్, అక్టోబర్ 26, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 28 నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపీపీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మండల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, సర్పంచులు, సమస్త మండల సర్వ సభ్యులు ఉదయం 11 గంటలకు ఎంపీడీఓ సమావేశం హాలులో విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.

## దళిత బంధు లబ్ధిదారులను మోసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**-- డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చెల్పూరి రాములు**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

దళిత బంధు లబ్ధిదారులను మోసం చేస్తున్న వారిపై జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చెల్పూరి రాములు కోరారు. జమ్మికుంట పట్టణంలోని తెలంగాణ రైతు సంఘం భవనంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చెల్పూరి రాములు మాట్లాడుతూ... దళిత బంధు ద్వారా బర్రెల యూనిట్లు పెట్టుకున్నా లబ్ధిదారులను మోసం చేస్తున్న ముల్కనూర్ పాల డెయిరీ, విజయ పాల డెయిరీ, కరీంనగర్ డెయిరీ, నాగార్జున పాల డెయిరీ, పశువుల డాక్టర్లు వీరిపై వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు ద్వారా బర్రెల యూనిట్లను పెట్టుకుని ఉపాధి దొరుకుతుందని ఆశ పడ్డ నిరుద్యోగ యువతను మోసం చేస్తున్న పశువుల డాక్టర్లు పాలడైరీ వాళ్ళు వేరే రాష్ట్రం పోయి నాలుగు రోజులు బర్రెలను పర్యవేక్షించి మన రాష్ట్ర వాతావరణానికి ఈ బర్లు 10 లీటర్ల పాలు ఇస్తాయని నమ్మబలికి ఒక్కొక్క బర్రెకు లక్ష రూపాయల చొప్పున వెచ్చించి లబ్ధిదారులను కొనే విధంగా చేశారని, బర్రెలను రాష్ట్రానికి లబ్ధిదారులు తీసుకుని వచ్చారు. వచ్చిన తర్వాత వాటికి ఇక్కడి వాతావరణం పడక బర్రెలు పాలు తక్కువ ఇస్తున్నాయని, గడ్డి మేస్త లేవని, చావు బ్రతుకుల మీద కొట్టుమిట్టాడుతున్నాయని, లబ్ధిదారులు అమ్మబోతే 20, 30వేల రూపాయలకు అమ్ముడుపోతాయని, అంతకు మించి రావని మీరు మోసపోయారని మధ్య దళారులు అంటున్నారు. పశువుల డాక్టర్లు పాలడైరీ వారు మమ్ములను మోసం చేశారని లబోదిబోమని బోరును విలపిస్తున్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి పాలడైరీ వాళ్ళపై పశువుల డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య( డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఆందోళన పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.




## శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ. 25116 విరాళం అందజేసిన చిటికెన విద్యాసాగర్

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని అబాది జమ్మికుంటలో చాళుక్యుల కాలంలో సుమారు 1100 సంవత్సరాల క్రితం చాళుక్య రాజు నిర్మించినటువంటి శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం పూజలు లేకుండా పూర్తిగా శిథిలమై, నిరుపయోగంగా ఉండడం వలన కాలనీవాసులు, కొంత మంది యువకులు ముందుకు వచ్చి జీర్ణోద్ధరణ కార్యక్రమంలో అనంతరం, నూతన ఆలయానికి భూమి పూజ చేసి నిర్మాణం పూర్తి దశలో ఉన్నందున స్వామివారి అనుగ్రహం పొందిన భక్తులు విరాళం అందించడం జరుగుతున్నది. జమ్మికుంట మండలంలోని పూర్వం విజయగిరి ఇప్పుడు (బిజిగిరిషరీఫ్) గ్రామానికి చెందిన చిటికెన విద్యాసాగర్ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ నిర్మాణంలో భాగంగా రూ. 25116 బుధవారం విరాళంగా అందించారు. వారికి వారి కుటుంబ సభ్యులకు, ఇదివరకు నిర్మాణం సంబంధించిన దాతలు అందరికి పేరు పేరునా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి హనుమాన్ స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కార్యనిర్వాహణ కార్యదర్శి ఆకుల రాజేందర్ కోరారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణ కార్యదర్శి ఆకుల రాజేందర్, భక్తులు దిడ్డి నరేందర్ పాల్గొన్నారు.

## నేత్రదానం, శరీర అవయవదానం చేయుటకు ఏకగ్రీవ తీర్మానం చేసిన గ్రామస్థులు

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండలం అబ్బిడిపల్లి గ్రామంలో గ్రామ పంచాయితీ సర్పంచ్ ఓజ్జా కోమలత శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలకవర్గం కలిసి గ్రామ ప్రజలకు గ్రామ సభ నిర్వహించారు. ముఖ్యంగా లక్షలాది మంది చూపులేక చీకటి జీవితాలను అనుభవిస్తున్నారని, అవయవాలు దెబ్బతిని దొరకక అనేక మంది అర్థాంతరంగా మరణిస్తున్నారని, పార్థివ దేహాల కొరతతో భావి వైద్యుల విద్యకు అంతరాయం కలుగుతుందని, గత కొన్నేళ్ళుగా సదాశయ ఫౌండేషన్, తెలంగాణ నేత్రదాన శరీర అవయవదాతల సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీష్మాచారి ప్రచారం ద్వారా తెలుసుకున్నారు. ఈ పరిస్థితి అర్థం చేసుకుని బుధవారం గ్రామస్థుల మధ్య గ్రామసభ నిర్వహించి, కార్నియల్ అంధత్వ రహిత తెలంగాణ ధ్యేయంగా గ్రామంలో మరణించిన ప్రతి వ్యక్తి నేత్రదానం చేయాలని, వీలును బట్టి అవయవ, శరీర దానానికి పూనుకోవాలని గ్రామసభ ఏకగ్రీవ తీర్మానం చేసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సర్పంచ్ కోమలత శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఈ నిర్ణయం ఇతరులకు తెలిస్తే మరెంతో మంది ముందుకు వస్తారనే విశ్వాసంతో ఈ తీర్మానం ప్రతిని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఇచ్చుట తీర్మానం చేయడమైనదని, గ్రామంలో నేత్ర, అవయవ, శరీర దానాలు చేయుటకు సదాశయ ఫౌండేషన్ వారి సహకారంతో ముందుకు నడవాలని నిర్ణయం తీసుకుందామన్నారు. జిల్లా అధ్యక్షులు భీష్మచారి మాట్లాడుతూ... గ్రామ సభలో నేత్రదానం, శరీర అవయవదానం చేస్తామని ఏకగ్రీవంగా తీర్మానం చేయడం ఇది తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారి అని, ఆ గ్రామ సర్పంచ్‌కి, పాలకవర్గానికి, గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఎండి. హుసేన్, వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, సదాశయ ఫౌండేషన్ బాధ్యులు డాక్టర్ భీష్మాచారి, ఇప్పనపల్లిని వెంకటేశ్వర్లు, కొండ్ర వేణు, కరుణాకర్ రెడ్డి, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## దళిత బంధుతో దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**-- జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం**

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

దళితులు దళిత బంధును సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం అన్నారు. జమ్మికుంట మండలం వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన దుగ్యాల వసంత దళిత బంధు పథకం ద్వారా వచ్చిన సూపర్ మార్కెట్ జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం ముఖ్య అతిథులుగా పాల్గొని సూపర్ మార్కెట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... భారతదేశంలో ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టని పథకాన్ని దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్ర సిఎం కేసీఆర్ దళితులందరి పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ పథకం ద్వారా దళిత కుటుంబాలలో ఆర్థికంగా ఎదగాలని వారు కోరారు. దళిత బంధు పథకం ఇప్పటికే 80 శాతం పూర్తియిందని గుర్తు చేశారు. మిగతా రాని వారు కూడా త్వరలో ఈ పథకం చేకూరుతుందని వారు వివరించారు. దళిత బంధు ద్వారా ఎంతో మంది దళిత కుటుంబాలు సంతోషంగా ఉన్నాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరపల్లి సర్పంచ్ బోయిని రాజ్ కుమార్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మహేందర్, కుమార్, శ్యామ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పాపయ్య పల్లి ఉప సర్పంచ్‌పై నెగ్గిన అవిశ్వాసం

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

జమ్మికుంట మండలంలోని పాపయ్యపల్లి గ్రామ ఉప సర్పంచ్ వైద్యపల్లి కవితపై పెట్టిన అవిశ్వాస తీర్మానం బుధవారం నెగ్గింది. జమ్మికుంట మండలం పాపయ్యపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్, తహశీల్దార్ రాజేశ్వరి సమక్షంలో గ్రామ సర్పంచ్ వజ్జెపల్లి ఆగయ్య అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గతంలో ఉప సర్పంచ్ వజ్జపల్లి కవితపై అవిశ్వాసం ప్రకటిస్తూ గత నెల 5న జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్‌కు సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు ఫిర్యాదు అందజేశారు. ఈ మేరకు బుధవారం జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ సమక్షంలో ఉప సర్పంచ్ కవితపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతూ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వార్డు సభ్యులు స్వరూప, సరోజన, రాము, సంజీవ రావు, స్రవంతి హాజరయ్యారు. 8 మంది వార్డు సభ్యులకు గాను ఏడుగురు వార్డు సభ్యులు సమావేశానికి హాజరయ్యారు. ఉప సర్పంచ్ కవితపై పెట్టిన అవిశ్వాస తీర్మానం గురించి అధికారులు, వార్డు సభ్యులకు వివరించారు. అందులో ఉప సర్పంచ్ పదవి నుంచి కవిత ను తొలగించాలని ఏడుగురు వార్డు సభ్యులు తీర్మానం చేస్తూ చేతులు పైకి ఎత్తారు. మెజార్టీ సభ్యుల తీర్మానం మేరకు ఉప సర్పంచ్‌గా కొనసాగిన కవితను పదవి నుంచి తొలగించినట్లు అధికారులు వెల్లడించారు. నూతన ఉప సర్పంచ్ ఎన్నిక కోసం మరో తేదిని ఉన్నతాధికారులు ఖరారు చేస్తారని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## పరిశ్రమల స్థాపనకు ఔత్సాహికులను ప్రోత్సహించాలి

### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : పరిశ్రమల స్థాపనకు ఔత్సాహికులను మరింతమంది ముందుకు వచ్చేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లాపరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో పరిశ్రమల స్థాపనపై ప్రోత్సాహక కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. టీఎస్ ఐపాస్-2014చట్టం కింద మొత్తం 41దరఖాస్తులు వచ్చాయని అందులో 28దరఖాస్తులకు అనుమతి మంజూరు చేయగా ఎనిమిది దరఖాస్తులు తిరస్కరించడం జరిగిందన్నారు. మిగిలిన దరఖాస్తులు పరిశీలనలో ఉన్నట్లు పరిశ్రమ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. టీప్రైడ్ పథకంలో భాగంగా ఎస్సీ5, ఎస్టీ32, మొత్తం 37అభ్యర్థుల దరఖాస్తులను వాహనాలకు సంబంధించి సబ్సిడీ మంజూరుకు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ఔత్సాహికులు మరింతమంది ముందుకు వచ్చేలా ప్రోత్సహించాలని సూచించారు. పరిశ్రమలకోసం దరఖాస్తు చేసుకున్న వారికి నిర్ణీత కాలంలో అనుమతులు జారీ చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో జిల్లా పరిశ్రమ అధికారి రమేష్, ఎస్సీ ఎలక్ట్రిసిటి మల్లికార్జున్ పరిశ్రమ శాఖకు చెందిన వరంగల్ రీజియన్ అధికారులు పాల్గొన్నారు.

## భారత్ జోడో యాత్ర సీడీని ఆవిష్కరించిన టిపిసిసి అధ్యక్షులు



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: భారత్ జోడో యాత్రపై నాయిని రాజేందర్‌రెడ్డి రూపొందించిన పాట సీడీని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. తెలంగాణలో భారత్ జోడో యాత్ర జరుగుతున్న సందర్భంగా బుదవారం మునుగోడు మండలం కొంపల్లి క్యాంప్ కార్యాలయంలో హనుమకొండ, వరంగల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి రూపొందించిన నూతన పాట సీడీనీ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమక్షంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మీడాయ ముందు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయిని రాజేందర్, కార్పొరేటర్ తోట వెంకన్న, టిపిసిసి కార్యదర్శి మహ్మద్ అయూబ్, హన్మకొండ జిల్లా ఎస్ డిపార్ట్మెంట్ చైర్మన్ పెరుమాండ్ల రామకృష్ణ, టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శి మహ్మద్ మస్తాక్, నెహాల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహమ్మద్ అంకూష్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అలువాల కార్తిక్, నాయకులు సాయిరాంయాదవ్, మహమ్మద్ రహమతుల్ల, అరుణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ స్కూళ్ళ నిర్వహణ బాగుండాలి!

- ఆహారం తాగునీరు, పాఠశాల ఆవరణ మెరుగుపడాలి
- విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఆశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవు
- అన్నం, కూరలు రుచికరంగా వండిపెట్టించండి
- స్టోర్ గదులు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించండి
- ఆశ్రమ స్కూళ్ళు, బాలికల కళాశాల బాగోగులు పరిశీలన
- కళాశాల ఆశ్రమ స్కూల్ నిర్వహణపై అసంతృప్తి చెందిన పీవో
- కళాశాల ప్రిన్సిపల్ లేకపోవడంతో ఆగ్రహం



తాడ్వాయి, ప్రభాతవార్త: ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన విద్యార్థులు చదువుకునే ఆశ్రమ స్కూల్స్, బాలికల కళాశాలలు బాగుండాలని ఏటూరునాగారం ఐటిడిఏ పీవో అంకిత్ అన్నారు. తాడ్వాయి మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించారు. మొదటగా అన్నం వండే వంట షెడ్‌ను సందర్శించి ఆహారం, కూరలను పరిశీలించారు. ఈ సందర్భంగా వంటమనుషలతో మాట్లాడుతూ.. వారానికి ఏఏ రోజుల్లో పెడుతున్నారని, ఆదివారం మటన్, చికెన్ ఏమైనా పెడుతున్నారా ..? అని అడిగారు. కూరవంటకంలో మోతాదుకు మించిన కోప్ సామాగ్రిని వేయకూడదని సూచించారు. వంటనూనె బాగాపోస్తే రకరకాల జబ్బులు వాటిల్లుతాయని వంట మనుషలకు ఆదేశించారు. అదేవిధంగా ఆశ్రమ పాఠశాలలోని స్టోర్ గదిని సందర్శించి బియ్యం నిల్వలను పరిశీలించారు. బియ్యం, నూనె, పప్పులు, చింతపండు, ఇతర సామాగ్రిని పరిశీలించారు. ఆహార పదార్థాలను గదులకు దగ్గర దగ్గరగా ఉంచితే పాడవుతాయని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని డబ్ల్యూహెచ్‌వో రెగ్యులర్ వార్డెన్‌ను ఆదేశించారు. అనంతరం పక్కనే గల బాలికల గిరిజన కళాశాలను సందర్శించి బాలికలతో మాట్లాడారు. ఇంటర్ మొదటి రెండు సంవత్సరాలు విద్యాబోధన ఏ విధంగా ఉందని అడిగి తెలుసుకున్నారు. అనంతరం బియ్యం, నిత్యావసర సరుకులు, భద్రపరిచే గదిని సందర్శించారు. స్టోర్ రూంలో వస్తువులు భద్రపరచడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాల నిర్వహణ కూడా ఏ మాత్రం బాలేదని, ఒకటే భవనంలో విద్యాబోధన, అదేగదులలో హస్టల్ నిర్వహణ చేయడం బాగుండదన్నారు. ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే అధికారుల దృష్టికి తేవాలన్నారు. కళాశాల నిర్వహకులు ఎటు వెళ్ళారని ప్రశ్నించారు. దీంతో మహిళా టీచర్లు ఒకరి మొహం ఒకరు చూసుకున్నారు. కళాశాల నిర్వహించే ప్రిన్సిపల్ లేకపోతే ఏ విధంగా ఉంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వెంట పలువురు అధికారులు, కళాశాల టీచర్లు, తదితరులు ఉన్నారు.





## అంకిత భావంతో విధులు నిర్వహించాలి

### పోలీసు అధికారులకు సూచించిన ఎస్పీ శరత్‌చంద్ర పవార్

**మహబూబాబాద్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:**



అనునిత్యం ప్రజల రక్షణ కొరకు అంకిత భావంతో విధులు నిర్వహించాలి జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ పోలీసు అధికారులకు సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలో పోలీసు కార్యాలయంలో జిల్లా పరిధిలో బాధ్యతగా విధులు నిర్వహించి ప్రతిభ కనబర్చిన పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రంతో పాటు ఘనంగా సన్మానించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజల కోసం ప్రతి ఒక్కరు అంకిత భావంతో పనిచేస్తూ ఎల్లప్పుడూ సేవలందిస్తూ అందుబాటులో ఉండాలన్నారు.

### ఆత్మస్థైర్యంతో ఎన్నో విజయాలు సాధించవచ్చు

యువత ఆత్మస్థైర్యం ఉంటే ఎన్నో విజయాలు సాధించవచ్చని జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. జిల్లాలోని మరిపెడ మండలం భూక్యా తండాకు చెందిన భూక్యా యశ్వంత్ గత నెల రష్యా, యూరప్‌లోని ఎత్తైన శిఖరాన్ని చేరుకోవడం ద్వారా తన జీవితంలో ఎన్నో మైలురాళ్లను సాధించాడన్నారు. అనంతరం యశ్వంత్‌ను ఎస్పీ ఘనంగా సన్మానించారు.

## రక్షణ సుత్రాలు పాటించాలి




**భూపాలపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

సింగరేణిలో పని చేస్తున్న ప్రతి ఉద్యోగి రక్షణ సూత్రాలను తప్పకుండా పాటించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. ఏరియాలోని గనుల వృత్తి శిక్షణ కేంద్రంలో బుధవారం 53వ రక్షణ వారోత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంకు రక్షణ తనిఖీ బృందం కన్వీనర్ రాంచందర్ ఆద్వర్యంలో సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ప్రతి సింగరేణి కార్మికుడు విధులకు హాజరయ్యే క్రమంలో రక్షణ సూత్రాలను పాటించాలని, వీటీసీలో నేర్చుకున్న నియమాలను తప్పకుండా గనిలో పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం విజయప్రసాద్, వీటీసీ మేనేజర్ పాఠక్, యూనియన్ నాయకులు కొక్కుల తిరుపతి, మోటపలుకుల రమేష్, శిక్షఖులు బందెల చందర్‌రావు, ఆంజనేయులు, దేవేందర్ తదితరులు పాల్గోన్నట్లు అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు.

## ఆటలో గెలుపు ఓటమిలు ప్రధానం కాదు పాల్గొనడం ముఖ్యం

### కేయూ వీసీ ఆచార్య టి.రమేష్

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 26, ప్రభాతవార్త:**

ఆటలో గెలుపు ఓటమిలు ప్రధానం కాదు పాల్గొనడం ముఖ్యం అని కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ క్రీడా ప్రాంగణంలో బుధవారం ఇంటర్ కాలేజీయేట్ క్రికెట్ (పురుషుల)పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు తమ లక్ష్యంపై దృష్టిపెట్టాలన్నారు. పోటీలో గెలుపు ఓటమిలు సహజం అన్నారు. కిట్స్ కాలేజి వరంగల్, ఎస్‌వీఎస్ కళాశాలలమధ్య జరిగిన పోటీలో కిట్స కళాశాల, యూనివర్శిటి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల భారతి డిగ్రీ కాలేజీ -ఎల్‌బీ కాలేజీ మధ్యజరిగిన పోటీలో ఎల్‌బి కళాశాల, మాస్టర్‌జీ కాలేజీ-సీకెఎం మధ్య జరిగిన పోటీలో మాస్టర్‌జీ కాలేజ్, టీటీడబ్ల్యుఆర్డఈసీ, మహబూబాబాద్, యూనివర్శిటీ ఇంజనీరింగ్ కాలేజ్ మధ్య జరిగినపోటీలో యూనివర్శిటి ఇంజనీరింగ్‌కాలేజ్, అదేవిధంగా అరోరా, న్యూసైన్స్ కాలేజీ మధ్య జరిగిన పోటీలో న్యూసైన్స్ కాలేజీలు విజయం సాధించి క్వార్టర్ ఫైనల్‌కు వెళ్లినట్లు విశ్వవిద్యాలయ క్రీడా కార్యదర్శిని డాకట్ సవితా జ్యోత్స్న తెలిపారు. కార్యక్రమంలో ఆచార్య ఆర్.మల్లికార్జున్‌రెడ్డి, ఆచార్య ఎన్.వాసుదేవరెడ్డి, డాక్టర్ పి.భాస్కర్, ఉదయభాను తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పోలీస్ అమర వీరుల వారోత్సవాలు

మామునూర్ అక్టోబర్ 26 ప్రభాతవార్త:

ఖిలా వరంగల్ మండలం మామునూర్ బెటాలియన్ పోలీస్ క్యాంప్ నందు పోలీస్ అమరవీరుల వారోత్సవాలు 2022లో భాగంగా బైక్ ర్యాలీని నాలుగవ, ఐదవ బెటాలియన్ల సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నాలుగవ బెటాలియన్ కమాండెంట్ డి.శివప్రసాద్ రెడ్డి జెండా ఊపి బైక్ ర్యాలిని ప్రారంభించారు. ఈ ర్యాలి నాలుగో బెటాలియన్ మెయిన్ గేట్ నుంచి ఆర్.టి.ఓ ఆఫీస్ సర్కిల్ వరకు తిరిగి మామునూర్ మీదుగా వాగ్దావి కాలేజ్ జంక్షన్ నుంచి తిరిగి మామునూర్ క్యాంపు వరకు సాగింది. ర్యాలిలో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు తెలియపరుస్తూ



ప్రతి ఒక్క సిబ్బంది హెల్మెంట్ ను ధరించి పోలీస్ అమరవీరులకు జోహర్లు అని నినాదాలు చేశారు. ఈ ర్యాలిలో నాలుగు, ఐదవ బెటాలియన్ అధికార సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ గౌరవ డీజీపీ తెలంగాణ రాష్ట్రం ఆదేశానుసారం పోలీస్ అమరవీరులకు నివాళిగా ప్రతి సంవత్సరం వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. పోలీస్ సిబ్బంది అధికారులకు, విద్యార్థులకు పోలీస్ వ్యవస్థ గురించి వ్యాసరచన పోటిలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ డి.నరేందర్‌రెడ్డి, పి.జయరామ్, సోమని, అర్ఐలు శోభన్ చంద్రన్న, రాజ్‌కుమార్, అన్నయ, ధయశిల, ఆర్.ఎస్.ఐ అనిల్, రంజిత్, బెటాలియాన్ అధికారులు సిబ్బంది సభ్యులు పాల్గొన్నారు.

## కృషి విజ్ఞా కేంద్రం ఆధ్వర్యంలో స్వచ్ఛత పై అవగాహన సదస్సు

**శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ రాజన్న**

మామునూర్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:




వరంగల్ జిల్లా మామునూర్ లోని విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ రాజన్న ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ విద్యార్థులకు స్వచ్ఛత పైన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజన్న మాట్లాడుతూ స్వచ్ఛత క్యాంపెయిన్ 2014నుంచి 2019వరకు మొదటి విడత అదే విధంగా 2020 21 నుంచి 2025వరకు రెండో విడత నిర్వహిస్తామని తెలియజేశారు. విద్యార్థి దశ నుంచి వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పైన ప్రతి ఒక్కరు కూడా అవగాహన కలిగి ఉండాలని మన చుట్టూ ఉండే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వల్ల అనేక రకమైనటువంటి వ్యాధుల నుంచి మనం కాపాడుకోవచ్చు అదే విధంగా ఈవ్యర్థాలను ఉపయోగించి వర్మీకంపోస్ట్ తయారు చేసుకోవచ్చని సూచించారు. డాక్టర్ సిహెచ్ సౌమ్య వైద్య శాస్త్లవేత్త మాట్లాడుతూ విద్యార్థినిలు తమ యొక్క వ్యక్తిగత పరిశుభ్రత పైన శ్రద్ధ చూపాలని తెలియాజేశారు. కెవికే శాస్త్రవేత్త డాక్టర్ శ్యాంప్రసాద్, పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ డాక్టర్ హనుమంతరావు పాల్గొన్నారు.

## బైక్ ర్యాలీకి అనుమతి ఇవ్వాలి : ఎసిపికి వినతి

**జిల్లా కన్వీనర్ చిలువేరు రాజేందర్**

వరంగల్ క్రైం అక్టోబర్26 ప్రభాతవార్త:



బిఎన్‌ఆర్‌కెఎస్ అధ్వర్యంలో ఈ నెల 31న కలెక్టర్ కార్యాలయం వరకు తలపెట్టిన బైక్ ర్యాలీకి అనుమతి ఇవ్వాలంటూ జిల్లా కన్వీనర్ చిలువేరు రాజేందర్ అధ్యక్షతన వరంగల్ ఎసిపి కలకోట గిరి కుమారు ను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిన్‌ఆర్‌కెఎస్ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు కామల్ల అయిలన్న అదేశాల మేరకు కార్మిక సమస్యలు పరిష్కరించాలంటూ బైక్ ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వినతి పత్రం లో తెలిపిన విషయాల ప్రకారం శాంతి యుతంగా బైక్ ర్యాలీ చేపట్టిన కార్మికల సమస్యలు 2009 కి లేబర్ కార్డుల సమస్యలు, ఆన్లైన్ నమోదు నిషేదం, కార్మికునికి చేందాల్సిన ఇన్సూరెన్స్ పథకాలు, మరణించిన కార్మికుని ఇన్సూరెన్స్ లో మార్పు, కార్మిక పెన్షన్, సంఘ భవన నిర్మాణానికి భూమి ఇంక పలు విషయాలు సమస్యల పరిష్కారాపికై శాంతి యుతంగా బైక్ ర్యాలీ చేపట్టి వరంగల్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. పలు విషయాలు చర్చించిన అనంతరం వరంగల్ ఎసిపి కలకోట గిరి కుమార్ సానుకూలంగా స్పందించారు అని తెలిపారు. బిఎన్‌అర్ కెఎస్ జిల్లా నాయకులు సంగినేని కృష్ణ, మహ్మద్ జావీద్ పాషా, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేసిన వారిపై కేసు నమోదు

హసన్ పర్తి అక్టోబర్ 26 ప్రభాతవార్త:





హసన్ పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని పైడిపల్లి ఆదర్శ కాలనీకి చెందిన సురాసా భరత్ కుటుంబ సభ్యులపై దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ రావుల నరేందర్ తెలిపారు. ఇన్‌స్పెక్టర్ కథనం ప్రకారం హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధి పైడిపల్లి ఆదర్శ కాలనీకి చెందిన సురాసి భరత్, అతని తల్లి స్వరూప, సోదరి శిరీష, అత్త దాసరి సమ్మక్క బంధువు గొల్ల రమేష్ లపై ఇదే గ్రామానికి చెందిన పెరుమాండ్ల రేనుకరావు, అతని అనుచరులు పేరుమాండ్ల నర్సింగరావు, బుజుగుండ్ల మధుసూధన్ లతో పాటు మరికొంత మందికలిసి దాడికి పాల్పడ్డారు. ఈ ఘంటనలో భరత్,అతని తల్లి స్వరూప, అత్త సమ్మక్క, సోదరి శిరీష, బందువు రమేష్ కు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఇన్స్‌పెక్టర్ రావుల నరేందర్ తెలిపారు.

## రంగాశాయిపేట కార్మిక అడ్డా వద్ద కరపత్రాల ఆవిష్కరణ

**జిల్లా కన్వీనర్ చిలువేరు రాజేందర్**

మామునూర్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:

బిఎన్ అర్ కెఎస్ అథ్వర్యంలో ఈ నెల 31న చేపట్టీన బైక్ ర్యాలీకి సంబంధించిన కరపత్రాలను రంగసాయిపేట కార్మిక అడ్డా వద్ద కార్మిక నాయకులతో కలిసి బిఎన్‌ఆర్‌కెఎస్ వరంగల్ జిల్లా కన్వీనర్ చిలువేరు రాజేందర్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ బిఎన్‌ఆర్ కెఎస్ రాష్ట్ర అధ్యక్షులు కామల్ల అయిలన్న ఆదేశాల మేరకు చేపట్టే బైక్ ర్యాలీలో అడ్డా కార్మికులందరూ పాల్గోనాలని పిలుపునిచ్చారు. కార్మికులందరూ ఐక్యతతో కలిసి కట్టుగా నడుస్తనే కార్మిక సమస్యలు పరిష్కారించ పడుతాయని అన్నారు. కార్మిక హక్కులు, ఆన్లైన్ విదానం రద్దు, కార్మికుల పెన్షన్, సొంత ఇంటి భవనం, ఇన్స్‌రెన్స్ పెంపు పలు సమస్యల పరిష్కారణ కోసం శాంతి యుతంగా ర్యాలీ చేసి జిల్లా కలెక్టర్‌కు వినతీ పత్రం అందివ్వాలని తెలిపారు. ప్రతి కార్మికుడు పాల్గొని బైక్ ర్యాలీ జయ ప్రదం చేయాలని కోరారు. ఈ కరపత్రాల పంపిణి కార్యక్రమాన్ని రంగసాయి పేట, పాపయ్యపేట ,చమన్ పోచమ్మమైదన్ అడ్డాలపై పంపిణి చేయడం జరిగింది. మల్లం రమేష్, తూళ్ళరాజు, అడ్డా అధ్యక్షులు రాజేశ్వర్, వెంకన్న,సారంగపాణి, పాపయ్య, సదానందం, తూళ్ళబాబు, పరం జ్యోతి, సతీష్, రవి, బాస్కర్, కనకయ్య, కుమార స్వామి, నర్స య్య, సత్యం రాంమూర్తి, ఉప్పలయ్య, శ్రీనివాస్ కార్మికులు పాల్గోన్నారు.






## కళాబృందంచే అవగాహన కార్యక్రమం

భీమదేవరపల్లి అక్టోబర్ 26 ప్రభాతవార్త:



కొత్తపల్లి గ్రామంలో సైబర్ నేరాలపై కళాబృందం చేత అవగాహన కార్యక్రమాన్ని ముల్కనూర్ ఎస్సై.ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా సిఐ మాట్లాడుతూ సిపి అదేశాల మేరకు డిసిపి సూచన మేరకు జాగృత పోలీస్ కళాబృందం చేత ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిదిలో సాంఘిక దురాచారలు సైబర్ నేరాలు ట్రాఫిక్ నియమాలు రోడ్డు ప్రమాదాలు నివారణలు మూడనమ్మకాలు ఆత్మహత్యలు నివారణ మహిళలకు సంబంధించిన చట్టాల పై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామంలు స్వచ్ఛందంగా సీసీ కెమెరా స్థాపనకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హైమావతి మాధుసూదన్ ఎస్సై.ప్రవీణ్ కుమార్ జిల్లా ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు మండల సురేందర్ పోలీస్ సిబ్బంది జాగృతి కలబృందం గ్రామ ప్రజలు యువకులు మహిళలు ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టిక్ ట్యాంక్ శుభ్రతపె అవగాహన కల్పించండి

**-నగర మేయర్ గుండు సుధారాణి**

**-ఆస్కి బల్దియా అధికారులతో సమీక్ష**

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్



సఫాయి మిత్ర సురక్ష షహార్ 2023లో భాగంగా ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సెప్టిక్ ట్యాంక్‌ను శుభ్రపరుచుకోవడంపై నగర ప్రజల్లో సంపూర్ణ అవగాహణ కల్పించాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులకు సూచించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఆస్కి బల్దియా సంయుక్తంగా నిర్వహించిన శానిటేషన్ రెస్పాన్స్ యూనిట్ (ఎస్ఆర్‌యు) సమీక్ష సమావేశంలో మేయర్ పాల్గొని తగు సూచనలు చేశారు .ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సఫాయి మిత్ర సురక్ష షహార్‌లో భాగంగా సెప్టిక్‌ట్యాంక్‌ను మ్యాన్‌వల్‌గా ట్యాంక్‌లో దిగి మలాన్ని నేరుగా తీయడం నిషేధించబడిందని యంత్రాల ద్వారానే తీయాలని తెలిపారు. అలాగే సఫాయి మిత్ర కార్మికులకు అవసరమైన భద్రత పరికరాలు జీడబ్ల్యూఎంసీ ద్వారా అందిస్తూ కార్మికుల రక్షణే ధ్యేయంగా జీడబ్ల్యూఎంసీ ముందంజలో ఉందన్నారు. నూతన మున్సిపల్ చట్టం 2019 ప్రకారం ఏర్పాటు చేసిన శానిటేషన్ రెస్పాన్స్ యూనిట్ నిర్వహణ పటిష్టంగా జరగాలని సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేయించుకునే వారు ఈ నంబర్‌కు సంప్రదించినచో బల్దియా ద్వారా శిక్షణ పొందిన ఆపరేటర్లు ఆధునాతన పద్ధతిలో శుభ్రపరుస్తారనిమేయర్ ఈ సందర్భంగా తెలిపారు. సెప్టిక్ ట్యాంక్ మ్యానువల్‌గా శుభ్రం చేస్తే చట్టం ప్రకారం శుభ్రం చేయించుకున్న యజమానికి, చేసిన కార్మికునికి మొదటిసారి 2 సంవత్సరాలు, రెండవసారి 5 సంవత్సరాల జైలుశిక్షతో పాటు రూ. 2లక్షల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. నగర వ్యాప్తంగా బిహేవియర్ చేంజ్ కమిటీ (బి.సి.సి)లను ఏర్పాటు చేసి అవగాహణ కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా అధికారులను మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఎంహెచ్ఓ డాక్టర్ జ్ఞానేశ్వర్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, సానిటరీ సూపర్వైజర్లు సాంబయ్య, భాస్కర్, ఆస్కి ప్రతినిధులు రాజమోహన్, అవినాష్, ఓంకార్, శానిటరీ ఇన్స్పెక్టర్లు సంపత్ రెడ్డి, ఎల్లస్వామి, సాంకేతిక సిబ్బంది గౌతమి పాల్గొన్నారు.

# జనగామ వార్త

## వైభవంగా కార్తీకమాస వేడుకలు..

### - మహాశివునికి ప్రత్యేకపూజలు

*రఘునాథపల్లి, అక్టోబరు 26, ప్రభాతవార్త:*
భారతీయులకు శ్రావణమాసం తరువాత అత్యంత పవిత్రమాసంగా



కార్తీకమాసం వైభవంగా ప్రారంభమైంది. బుధవారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని శ్రీమహాదేవస్వామి దేవాలయంలో మహాశివునికి ప్రత్యేక అర్చనలు, పూజలు నిర్వహించారు. పూజారి పిండిప్రోలు శ్రీనివాస్ శర్మ నేపథ్యంలో పుణ్యక్షేత్రమైన మహాదేవ స్వామి ఆలయంలో ఉదయమే స్వామివారికి హారతి ఇచ్చి పూజలు నిర్వహించారు. ఈ మాసంలో శివకేశవులను పూజించడం ద్వారా విశేష ఫలితాలు కలుగుతాయని పూర్వీకులు తెలిపారు. ఆలయానికి భక్తులు, ప్రజలు రావడంతో సందడే సందడి నెలకొంది. కార్యక్రమంలో శ్రీమహాదేవ స్వామి ఆలయం చైర్మన్‌కూరెళ్ల పెద్ద ఉపేందర్‌గుప్తా రేణుక దంపతులు, వ్యాపార వేత్తలు కూరెళ్ల వేదకుమార్, వినయ్‌కుమార్, లగిశెట్టి లింగయ్య మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్ తనిఖీచేసిన ఏసీపీ రఘుచందర్

*స్టేషన్‌ఘన్‌పూర్,అక్టోబరు 26, ప్రభాతవార్త:*
వార్షిక తనిఖీలలో భాగంగా స్టేషన్‌ఘన్‌పూర్ పోలీస్‌స్టేషన్‌ను ఏసీపీ డి.రఘుచందర్ బుధవారం తనిఖీచేశారు. ఈసందర్భంగా స్టేషన్‌లో



ఉన్నటువంటి వివిధ రకాల రికార్డులను పరిశీలించి ఎన్నికేసులు నమోదు అయ్యాయి, వాటిలో ఎన్ని పరిష్కారం జరిగాయి అనే విషయాలు సీఐ, ఎస్ఐలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా పోలీస్‌స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులపట్ల మర్యాదగా ప్రవర్తిస్తు పై అధికారుల ఆదేశాలను తూ చ తప్పకుండా పాటించాలని సూచనలు చేశారు. పోలీస్ సిబ్బందికి కేటాయించినటువంటి గ్రామాలలో జరిగేటువంటి పోలీసులకు విషయాలపై ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని వాటిని పై అదికారులకు తెలియచేయాలని తెలిపారు. అదేవిధంగా పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉండేటువంటి రౌడీలు, అనుమానితుల దినచర్యలను తెలుసుకుని వారిపై నిఘా కలిగి ఉండాలని సూచించారు. నమోదుచేసిన కేసులు పెండింగ్‌లో లేకుండా ఉండేవిధంగా చూడాలని ఏసీపీ పోలీస్‌సిబ్బందికి చెప్పారు. కార్యక్రమంలో సీఐ అల్లె రాఘవేందర్, ఎస్ఐ శ్రావణ్‌కుమార్, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

## మునుగోడులో ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

*లింగాలఘణపురం, అక్టోబరు 26, ప్రభాతవార్త:*
టీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని



స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య లింగాలఘణపురం జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డితో కలిసి మునుగోడులో ఇంటింట ప్రచారం నిర్వహించారు. మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల్లో భాగంగా సరంపేట గ్రామ ఇన్‌చార్జిలు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశానుసారం టీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య, లింగాలఘణపురం జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డిలు మండలానికి చెందిన నాయకులు, స్థానిక నాయకులతో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించి ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో నియోజకవర్గ వర్క్స్ కమిటీ అధ్యక్షుడు బొల్లంపల్లి నాగేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులుగౌడ్, నవాబుపేట ఎంపీటీసీ తీగల సిద్దుగౌడ్, తీగల శ్రీనివాస్, బొల్లంపల్లి మహేందర్, చింతల వెంకన్న, కోతిరాజు, గండి శ్రీను, ఉపేందర్, స్థానిక తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు టీకాలు వేయించాలి

*రఘునాథపల్లి, అక్టోబరు 26, ప్రభాతవార్త:*
పశువులకు లంపిస్కిన్ వ్యాధి సోకకుండా ముందస్తుగా టీకాలు వేయించుకోవాలని పశువైదా ్యధికారి రమ్య అన్నారు. మండలంలోని కోమల్ల




గ్రామంలో బుధవారం పశువులకు టీకాలు వేయడంపై రైతులకు అవగాహన కలిపించారు. ఈసందర్భంగా పశువైద్యాధికారి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఇప్పటికే ఈ వ్యాధి తొమ్మిది రాష్ట్రాలకు వ్యాపించిందని, ముందస్తు చర్యల్లో భాగంగా పశువులకు టీకాలు వేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు మన రాష్ట్రంలో ఏ ఒక్క పశువుకు ఈ వ్యాధి సోకలేదని, రైతులు భయపడాల్సిన పనిలేదని సూచించారు. పశువుల పాకలను శుభ్రంగా ఉంచుకుని దోమలు, ఈగలు రాకుండా చూసుకోవాలన్నారు. టీకాలు వేయించే వారికి మరో రోజు అవకాశం కల్పించి టీకాలు ఇస్తామని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బొల్లపల్లి మంజుల, ఉపసర్పంచ్ ఎన్నికల మురళి, పశువైద్యశాల కాంపౌండర్ ఉప్పలయ్య, రైతులు పాల్గొన్నారు.

## కార్యదర్శి కుటుంబాన్ని పరామర్శించిన మార్కెట్ కమిటి చైర్మన్ నరేందర్ రెడ్డి

*మల్యాల, ప్రభాత వార్త:*
మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యదర్శి జకనపల్లి రాజేందర్ తల్లి లక్ష్మి గుండెపోటుతో మృతి చెందగా, విషయం తెలుసుకున్న మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొరండ్ల నరేందర్ రెడ్డి బుధవారం కోహెడ మండలం రామచంద్రపురం గ్రామానికి వెళ్ళి కార్యదర్శి రాజేందర్‌ను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటి సూపర్‌వైజర్లు శ్రీదేవి, సిబ్బంది సత్యం, మధు పాల్గొన్నారు.

## చురుగ్గా పారిశుధ్య పనులు

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 26, ప్రభాతవార్త:*
మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో వార్డుల వారిగా పరిశీలన చేయడం జరిగింది. ఈమేరకు స్పందించిన పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ బుధవారం యుద్ధప్రాతిపదికన గ్రామంలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి పనులు చేపట్టారు. ముఖ్యంగా డ్రైనేజీలో పేరుకపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి మురుగునీరు సాఫీగా వెళ్లిపోయే విధంగా పనులు చేయించారు. అదేవిధంగా గ్రామంలోని గుంతలను మట్టితో పూడిపించారు. రోడ్లపై నిలిచిన నీటిగుంతల్లో స్ప్రేచేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. సమస్యలపై వెంటనే స్పందించి వాటి పరిష్కారానికి పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ పనులు చేపట్టడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో ఎంపీవో సుధీర్‌కుమార్, వార్డుసభ్యుడు లింగనబోయిన శ్రీనివాస్, కారోబార్ శ్రీనివాస్, జీపీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## జాతీయ శతాధిక కవిసమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

*జనగామ టౌన్, అక్టోబరు 26, ప్రభాతవార్త:*
శ్రీశ్రీ కళావేదిక జనగామ జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 30న యాదాద్రి



జిల్లాశాఖ నిర్వహించు యాదాద్రి కవితోత్సవం జాతీయ శతాధిక కవి సమ్మేళనం పోస్టర్‌ను బుధవారం జనగామలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి శ్రీశ్రీ కళావేదిక జనగామ అధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్ అధ్యక్షత వహించారు. ఆదివారం ఉదయం 9గంటలకు యాదాద్రి పద్మశాలిభవన్‌లో ప్రారంభమవుతుందని, జిల్లానుంచి కవులు అధికసంఖ్యలో హాజరు కావాలని ప్రభాకర్ కోరారు. ఈ కార్యక్రమంలో కవులు జి.కృష్ణ, పెట్లోజు సోమేశ్వరచారి, అయిలా సోమనర్సింహాచారి, బుదారపు లావణ్య, చిలుమోజు సాయికిరణ్, డాక్టర్ వేముల సదానందం పాల్గొన్నారు.

## డిబేట్ రాష్ట్రస్థాయి రెండవస్థానంలో జమీల్

*ప్రభాతవార్త ప్రతనిధి జనగామ :*
టీఎంఆర్ఎస్ బాయ్స్-1 జనగామకు కీర్తిని తీసుకరావడం ఆనందదాయకం అని జనగామ పట్టణ 28వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ సమద్ అన్నారు. టీఎంఆర్ఎస్ రాజేంద్రనగర్ బాలికల-1లో జరిగిన డిబేట్‌పోటీలో జనగామకు చెందిన టీఎంఆర్ఎస్‌బాయ్స్-1 8వ తరగతి విద్యార్థి జమీల్ రాష్ట్రస్థాయి పోటీలో రెండవస్థానంలో నిలిచారు. డిబేట్ పోటీలలో ఆఫ్‌లైన్ టీచింగ్ వర్సెస్ ఆన్‌లైన్ టీచింగ్, ఉమ్మడి కుటుంబం వర్సెస్ న్యూక్లియర్ ఫ్యామిలీ అనే అంశాలపై నిర్వహించినట్లు తెలిపారు. కాగా డిబేట్ పోటీలో రాష్ట్రస్థాయి రెండవస్థానంలో నిలిచిన జమీల్‌ను కౌన్సిలర్ మహమ్మద్ సమద్ సమక్షంలో డీఎండబ్ల్యుఓ సయ్యద్ ఇస్మాయిల్, గతంలో వరంగల్‌కుచెందిన టీఎంఆర్ఈఐఎస్ ప్రాంతీయ స్థాయి కోఆర్డినేటర్ ఆర్ఎల్‌సీ శ్రీపాల, పూర్వ వరంగల్ లోని విజిలెన్స్ బృందం మక్బూల్‌పాషా, అమ్జద్ అలీలు జమీల్‌ను అభినందించి మెమెంటోను అందచేశారు. అనంతరం అతని తల్లిదండ్రులతో కలిసి కేక్ కట్‌చేశారు. టీఎంఆర్ఎస్ బాయ్స్1 జనగామకు కీర్తిని తీసుకరావడం ఆనందంగా ఉందని తెలిపారు.



## ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలం

*జనగామ,అక్టోబరు 26, ప్రభాతవార్త:*
ఎక్సైజ్ కార్యాలయంలోని వాహనాలను వేలం వేయనున్నట్లు పాలకుర్తి మండల ఎక్సైజ్ సీఐ సంతోష్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు కేసుల్లో పట్టుబడిన నాలుగు ద్విచక్ర వాహనాలను నేడు(గురువారం) వేలం వేయనున్నట్లు పాలకుర్తి నియోజకవర్గ కేంద్రం మండల ఎక్సైజ్ సీఐ సంతోష్‌రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం 11గంటలకు పాలకుర్తి ఎక్సైజ్ కార్యాలయంలో వేలం నిర్వహిస్తామని, వేలంలో పాల్గొనే వారు రూ.5వేలు డిపాజిట్ చేయాలని తెలిపారు.

# మహిళపై పెట్రోల్ పోసి నిప్పు పెట్టిన వ్యక్తి

**-మహిళ పరిస్థితి విషమం..**

**తాడిచర్లలో సంఘటన**

**-చికిత్స నిమిత్తం ఎంజిఎంకు తరలింపు**

*మల్హర్‌రావు, అక్టోబర్ 26, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన ఓమహిళ(25)పై ఇదే గ్రామానికి చెందిన ఓవ్యక్తి పెట్రోలు పోసి నిప్పంటించిన సంఘటన మండలకేంద్రమైన తాడిచర్లలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..తాడిచర్ల ఎస్సీ కాలనీకి చెందిన వివాహితకు వివాహం అయ్యి ఓ కుమారుడు ఉన్నాడు. వివాహిత భర్త చనిపోవడంతో తాడిచర్లలోని తన తల్లిగారి ఇంటి వద్ద ఉంటుంది. కాగా ఇదే గ్రామానికి చెందిన ఓవ్యక్తితో ఏర్పడిన పరిచయం వల్ల గత కొన్నేళ్లుగా అక్రమ సంబంధం ఏర్పడింది. ఆవ్యక్తికి భార్య, ఓ కూతురు ఉన్నట్లు సమాచారం. కాగా ఆవ్యక్తి సదరు మహిళను రహస్యంగా వివాహం చేసుకున్నటు తెలిసింది. సదరు మహిళ ఆవ్యక్తిని ఇంటికి తీసుకెళ్లాలని పట్టుబట్టడంతో దీంతో అతని తల్లి అడ్డుపడుతుండడంతో వీళ్ల ఇద్దరి మధ్య గొడవ తీవ్రమై సదరు మహిళ ఇంటికి వెళ్లి ఒంటిపై పెట్రోల్ పోసి నిప్పంటించినట్లు తెలిపారు. మంటలకు హహిళ అరుస్తూ పరుగులు తీయడంతో చుట్టూ పక్కల వారు మంటలను చల్లార్చి కొయ్యూర్ పోలీసులకు సమాచారం అందించారు. బాధితురాలిని హుటాహుటినా జిల్లాకేంద్రంలోని వంద పడకల ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిసింది. కాగా ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మల్హర్ అడువుల్లో అటవీ దున్న సంచారం..?

**-ఇటీవల పెద్ద ఆనవాళ్లు..తాజాగా అటవీ దున్న ప్రత్యక్షం**

**-భయాందోళనలో మండల ప్రజలు**

*మల్హర్‌రావు, అక్టోబర్ 26, ప్రభాతవార్త*



మండలంలోని నాచారం, కొయ్యూరు, కిషన్‌రావుపల్లి అటవీ ప్రాంతంలో ఇటీవల పెద్దపులి సంచరించినట్లు పులి అడుగులు కనిపించిన విషయం తెలిసందే. తాజాగా బుధవారం కొయ్యూరు నాగులమ్మ అటవీ ప్రాంతంలో అటవీ దున్న సంచరించినట్లు భూపాలపల్లి వైపు వెలుతున్న ఓ లారీ డ్రైవర్ అటవీ దున్నకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో పెట్టడంతో మండల ప్రజలు మరింత భయాందోళనకు గురవుతున్నారు. మల్మర్ మండల అడవిలో దుప్పులు, కొండగొర్రెలు, మేకాలు వంటి వన్య ప్రాణి జంతువులు మాత్రమే సంచరించేవి. కాగా ఇటీవల పెద్దపులి, అటవి దున్న లాంటి క్రూర మృగాలు కనిపించినట్లు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సమీప అటవీ గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఈవిషయంపై సంబంధిత అటవీ అధికారులను వివరణ కోరగా అలాంటివేది తమ దృష్టికి రాలేదని తెలుపడం గమనార్హం.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

*పలిమెల(కాటారం), అక్టోబర్ 26, ప్రభాతవార్త*

పలిమెల మండలకేంద్రంలో నేడు ఉదయం 11గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కురుసం బుచ్చక్క అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ ప్రకాష్ రెడ్డి బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున ఇట్టి సమావేశానికి సంబంధిత ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు సమయాను కూలంగా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# పోలీసు రిక్రూట్‌మెంట్ శారీరక దారుఢ్య శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్26:*



తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ రిక్రూట్‌మెంట్ బోర్డు నిర్వహించిన సబ్ ఇన్‌స్పెక్టర్, కానిస్టేబుల్ పోలీసు విభాగంలో వివిధ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు మణుగూరు ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే శారీరక దారుఢ్య శిక్షణకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. మూడు నెలల పాటు అనుభవజ్ఞులైన శిక్షకులచే ఫిజికల్ ఫిట్‌నెస్ కోసం భద్రాద్రి స్టేడియం పీవీ కాలనీ నందు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ కొరకు మణుగూరు ఏరియా సింగరేణి ఉద్యోగుల, మాజీ సింగరేణి ఉద్యోగుల పిల్లలు, భూ నిర్వాసిత, పరిసర గ్రామాల నిరుద్యోగ యువత ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఇటీవల నిర్వహించిన ఇన్‌స్పెక్టర్ అండ్ కానిస్టేబుల్ పోలీసు విభాగంలో వివిధ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు పూర్తి వివరాలతో కూడిన ధరఖాస్తులు ఈనెల 31లోపు ఏరియా జీఎం కార్యాలయంలోని పర్సనల్ విభాగం నందు అందజేయాలని ఆయన తెలిపారు.

# ప్రజల వద్దకే ఆర్టీసీ సేవలు

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*




ఆర్టీసీ సేవలను ప్రజలు వినియోగించు కోవాలని భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ రామరావు పేర్కొన్నారు. బూర్గం పహాడ్ మండల పరిధిలోని మోరంపల్లి బంజర గ్రామంలో గల ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో బుధవారం ప్రజల వద్దకే ఆర్టీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ రామారావు మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితమని గ్రామగ్రామాలకు సేవలు విస్తరిస్తున్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రవాణా సౌకర్యం కోసం ఆర్టీసీ కార్గో సేవలను వినియోగించుకోవాలని సూచించారు. పలువురు ప్రయాణికులు స్థానికంగా నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంతో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ జడ్పిటిసి సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత, స్థానిక సర్పంచ్ భూక్యా దివ్యశ్రీ, భద్రాచలం ఆర్టీసీ డిపో సీఐ స్వామి, ఎస్ఏం నెహ్రూ, డీఐ రామయ్య, ఆపరేషన్ విభాగం వెంకన్న కోటేశ్వరరావు, రామకొండారెడ్డి పాల్గొన్నారు.

# నిర్వాసిత రైతులకు చెక్కులు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్26:*



మణుగూరు మండలంలో భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బీటీపీఎస్)కు బొగ్గు రవాణ చేసేందుకు ఏర్పాటు చేస్తున్న రైల్వే లైన్ నిర్మాణంలో భూములు కోల్పోయిన 25 మంది నిర్వాసిత రైతులకు నష్టపరిహారం చెక్కులు మంగళవారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు అందజేశారు. మణుగూరు తహసీల్దార్ కె.నాగరాజు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వర్‌రావు, ఆర్‌ఐలు శ్రీనివాసరావు, లీలావతి తదితరులు పాల్గొన్నారు.




# గుడుంబా నిల్వలపై ఎక్సైజ్ అధికారుల విస్తృత దాడులు

*మల్హర్‌రావు, అక్టోబర్ 26, ప్రభాతవార్త*



మండలంలోని అద్వాలపల్లి, పెద్దతూండ్ల, దుబ్బపేట, కొయ్యూరు, ఎడ్లపల్లి గ్రామాల్లోని గుడుంబా నిల్వలపై హైదరాబాద్ ఎక్సైజ్ ఎస్‌టిఎఫ్ సూపరిండెంట్ ప్రదీప్ రావు, భూపాలపల్లి సూపరిండెంట్ వి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం గుడుంబా నిల్వలపై విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో పులియబెట్టిన 900లీటర్ల బెల్లం పానకాన్ని, ఐదు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని ధ్వంసం చేసి తయారీ దారులైన రవీందర్, దేవేందర్, తిరుపతిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నాటుసారా తయారు చేసిన, అమ్మిన, రవాణా చేసిన ఉపేక్షించేది లేదని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈదాడుల్లో ఏఈఎస్ లింగాచారి, కాటారం ఎక్సైజ్ సిఐ మాటేటి ప్రశాంతి, ఎస్‌టిఎఫ్ సిఐ ప్రవీణ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ గంగాధర్, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీహరిహర క్షేత్రంలో 500ల మంది మాలధారణ

**-2000ల మందికి మహాఅన్నదానం**

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీహరిహర క్షేత్రంలో బుధవారం 500ల మంది అయ్యప్ప స్వామి భక్తులు మాలధారణ చేశారని భద్రాద్రి హరిహర క్షేత్ర కమిటీ సభ్యులు తెలియజేశారు. అదేవిధంగా మధ్యాహ్నం మహాఅన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో 2000ల మంది అయ్యప్ప స్వాములు, భక్తులు అన్నప్రసాదం స్వీకరించినట్లు తెలియజేశారు.

# ఓటర్ ఐడీకి ఆధార్ అనుసంధానం తప్పనిసరి

**-తహసిల్దార్ భగవాన్‌రెడ్డి**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండల పరిధిలో గల పలు గ్రామాల్లో స్వయంగా తహసిల్దార్ భగవాన్‌రెడ్డి తిరుగుతూ ఓటర్ ఐడీకి ఆధార్ అనుసంధానం తప్పనిసరి అని ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటర్ ఐడీకి ఆధార్ నెంబర్ లింక్ చేయకపోతే మీ విలువైన ఓటు కోల్పోవడమేకాక జనాభా లెక్కలలో మీ పేర్లు నమోదు కావని, రేషన్ బియ్యం, పలు ప్రభుత్వ పథకాలకు అర్హులు కారని, కావున ఆధార్ లింక్ చేయించుకోని వారు తప్పనిసరిగా లింక్ చేయించుకోవాలని తెలిపారు. తహసిల్దార్ వెంట ఆర్ అక్బర్, విఆర్‌ఏలు ముత్యం, శ్రీను, నాగేశ్వరరావులు ఉన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు



# పోలీసుల ఆద్వర్యంలో రక్తదాన శిబిరం

భూపాలపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త

పోలీసుల అమరవీరుల దినోత్సవాలను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిలా ్ల కేం ద్రంలో బుధవారం రక్తదాన శిభిరంను నిర్వహించారు. రక్తదాన శిభిరంలో 201 యూనిట్ల రక్తం సేకరణ చేశారు. పట్టణంలోని ఏఆర్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన మెగా రక్తదాన కార్యక్రమంను జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి అదనపు ఎస్పీ శ్రీనివాసులుతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని, వారి ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు. ఎంతో మంది రక్తం దొరకనందున అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఇటువంటి రక్తదాన శిభిరంలో రక్తదాతుల ఇచ్చిన రక్తంతో వారి ప్రాణాలను కాపాడటం జరుగుతుందని అన్నారు. ఆరోగ్యంగా



ఉండే ప్రతి ఒక్కరు మూడు మాసాలకోసారి రక్తంను దానం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రక _్తదానం చేసిన వారికి సర్టిపికెట్‌లను ఎస్పీ అందజేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి, కాటారం డీఎస్పీ ఏ రాములు, రామ్మెహన్‌రెడ్డి, ఇన్స్‌పెక్టర్లు సిహెచ్ రాజిరెడ్డి, జానీ నర్సింహులు, వాసుదేవరావు, అజయ్, జితేందర్‌రెడ్డి, కిరణ్, రంజిత్‌రావు, సంతోష్, సతీష్, ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా అద్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్, ఉపాద్యక్షుడు డాక్టర్ కిరణ్, డాక్టర్ ప్రవీణ్, జిల్లా పరిధిలోని పలువురు ఎస్ఐలు, సిబ్బంది పాల్గోన్నారు.

## రక్తదానం చేసిన ప్రదీప్‌కు సన్మానం

భూపాలపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త



రక్తదానం 42వ సారి చేసిన భూపాలపల్లి పట్టణంకు చెందిన గుమ ్మడి ప్రదీప్‌ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి శాలువా కప్పి సన్మానం చేశారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించిన రక్తదాన శిభిరంలో గుమ్మడి ప్రదీప్ 42వ సారీ రక్త దానం చేసి ఎంతో మందికి ప్రాణదాతగా నిలిచారు. ఈ సందర్భంగా ఎస్పీ సురేందర్‌రెడ్డి, అడిషినల్ ఎస్పీ శ్రీనివాసులు, డీఎస్పీ రాములు, రెడ్ క్రాస్ సోసైటి చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ కిరణ్ గుమ ్మడి ప్రదీప్‌ను అభినందించారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**-పోలీస్ అమల వీరుల త్యాగాలు చిరస్మరణీయం**

**-డిఎస్పీ రాఘవేంద్రర్‌రావు**

మణుగూరు క్రైమ్,అక్టోబర్ 26 ప్రభాతవార్త:




పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం యువత,పోలీస్ శాఖ వారు కలిసి పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీ స్థానిక పోలీస్ స్టేషన్ నుండి అంబేద్కర్ సెంటర్, సినిమాహల్ సెంటర్,తెలంగాణ చౌరస్తా మీదుగా సురక్షా బస్టాండ్ మరల అంబేద్కర్ కూడలి వరకు బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా డిఎస్పీ రాఘవేంద్రర్‌రావు మాట్లాడుతూ.. పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమన్నారు. అక్టోబర్ 21 నుంచి 31 వరకు ప్రజలకు పోలీసులు మరింత చేరువయ్యేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఎంతో మంది పోలీసు వీరులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధి నిర్వాహణలో ప్రాణాలర్పించారన్నారు. పోలీస్ అమరవీరున్నీ స్మరించుకోవడం మన అందరి భాధ్యత అన్నారు. సిఐ.ముత్యం రమేష్, ఎస్సైలు, రాజ్‌కుమార్, పురుషోత్తం, అశ్వాపురం ఎస్సై జితేందర్,నాగుల్ మీరా,ఏడుళ్ల బయ్యారం ఎస్సై సూరి, ఏఆర్ ఎస్సై రంజిత్, స్థానిక యువత,పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి ఆలయంలో ధ్వజస్తంభం ఏర్పాటుకు సన్నాహాలు

అశ్వాపురం,అక్టోబర్26,ప్రభాతవార్త.

మండలపరిధిలోని మల్లెలమడుగు పంచాయితీలో నెలకొన్న శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ధ్వజస్తంభం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆలయ కమిటి సభ్యులు కమటం భాస్కర్ తెలిపారు. బుధవారం ఆయన సామాజిక కార్యకర్త కర్నె రవితో కలసి మల్లూరు నర్సింహస్వామి ఆలయ వ్యవస్థాపకులు రాఘవాచారిని సంప్రదించగా, ధ్వజస్తంభ ప్రతిష్టకు హాజరవుతానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## ఘనంగా వద్దిరాజు నిఖిల్ జన్మదిన వేడుకలు

వరంగల్, అక్టోబర్ 26, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర టీఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కుమారుడైన వద్దిరాజు సాయి నిఖిల్ చంద్ర జన్మదిన వేడుకలు కొత్తవాడ ఆటోనగర్‌లోని లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాలలో వద్దిరాజు రవిచంద్ర యూత్ వింగ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పిల్లలతో కేక్ కట్ చేయించి పండ్లు, స్వీట్లు పంపిణీ చేయడంతో పాటు అంధుల పాఠశాల యాజమాన్యానికి పిల్లలకు ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర వ్యక్తిగత సహాయకులు వీణవంక కిరణ్ కుమార్, రవిచంద్ర యూత్ వింగ్ సభ్యులు జన్ను నాగరాజ్, సుధీర్, హరీష్, వినయ్, నగేష్, అశోక్, బబ్లు, రమేష్, సురేష్, నరేష్, సంతోష్, అవినాష్, శివకుమార్, దిలీప్, శ్రీధర్, అజార్, చిన్నపాషా, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పలకు అన్నదానం

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్26:

మణుగూరు పట్టణంలోని పైలట్ కాలనీ నందు శ్రీకాళీమాత ఆలయంలో బుధవారం ఆలయ అర్చకులు పండిట్ ఉప్పల సత్యనారాయణ శాస్త్రీ ఆధ్వర్యంలో 100 మంది అయ్యప్ప భక్తులు అయ్యప్ప మాలధారణ స్వీకరించారు. ఈ సందర్భంగా అర్చకులు ఉప్పల సత్యనారాయణ శాస్త్రీ మాట్లాడుతూ 34 సంవత్సరాలుగా మాలధారణ చేయడం జరుగుతుందని, ప్రతి సంవత్సరం కారీక మాసం ప్రారంభం రోజు నుంచి 41 రోజుల పాటు నిత్య అన్నదాన కార్యక్రమం భక్తులకు నిర్వహించబడుతుందని అన్నారు. 21 సంవత్సరాలుగా అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. అయ్యప్ప దీక్షలతోపాటు శివ దీక్షలు, భవానీ దీక్షలు కూడా స్వీకరించారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు గురు స్వామి, పొనగంటి కృష్ణ, బేతంచర్ల వెంకటేశ్వర్లు, రాంమూర్తి, సత్యం, శ్రీను, చామంచుల కృష్ణ, బాబి, ఎల్లారావు, మధు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పీసీసీ సభ్యుడు చల్లూరి మధుకు సన్మానం

భూపాలపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త

నూతనంగా పీసీసీ సభ్యుడుగా ఎన్నికైన ప్రముఖ న్యాయవాది చల్లూరి మధును నేతకాని సంఘం ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించటం జరుగుతుందని సనా ్నహాక కమిటీ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ భవనంలో నిర్వహించే కార్యక్రమంలో చల్లూరి మధుని ఘనంగా సన్మానించటం జరుగుతుందని, ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రజలు, మేదావులు అధిక సంఖ్యలో హాజరు కావాలని నిర్వాహకులు తెలిపారు.

## పీకేఓసీ-4 రోడ్డు అభివృద్ధి చేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్26:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-4కు వెళ్లే ద్విచక్ర వాహన రహదారి మెరుగు పరచాలని ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్య క్షులు వి.ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన బుధవారం పీకేఓసీ-4ను సందర్శించి అక్కడ పని చేస్తున్న కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలు వెంటనే యాజమాన్యం దృష్టికి తీసుకువెల్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. టీబీజీకేఎస్ నాయకులు వర్మ, మల్లేష్ పాల్గొన్నారు.

## ఎంఎల్‌సీ అభ్యర్థిని సన్మానించిన తాళ్లపల్లి ప్రకాష్

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

గ్రేటర్‌వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం ప్రతాప్ నగర్‌లోని ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలలో జీటీఏ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో జీటీఏ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సీ అభ్యర్థిగా ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం (జీటీఏ) తరుపున ఎంఎల్‌సీ అభ్యర్థి కాసం ప్రభాకర్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో కార్యవర్గ సభ్యులు ఘనంగా సత్కరించారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జీటీఏ వరంగల్ జిల్లా



ప్రధాన కార్యదర్శి, తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ కాసం ప్రభాకర్ గెలుపొందేందుకు ప్రత్యక్షంగాను పరోక్షంగాను జీటీఏ సభ్యులందరూ కృషి చేయాలని వారికి సూచించారు .ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బుచ్చి రెడ్డి, అధ్యక్షులు, డాక్టర్ దుర్గం రవి, వరంగల్ మండలాల బాధ్యులు బి.కోటేశ్వర్ సీహెచ్ భవాని, గంగాధర్, వి. రాజేందర్, డి. రఘు, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అత్యాశతో ప్రజలు జైలుపాలు కావద్దు

## - తొర్రూరు డిఎస్పీ రఘు

**మరిపెడ, అక్టోబర్ 26, ప్రభాతవార్త:**

పక్కవారి కంటే అధికంగా డబ్బు సంపాదించాలన్న అత్యాశతో ప్రజలు అక్రమ వ్యాపారాలు చేసి జైలుపాలు కావద్దని తొర్రూరు డిఎస్పీ రఘు అన్నారు. బుధవారం మండలంలోని వీరారం గ్రామ శివారు దుబ్బతండలో మరిపెడ సిఐ సాగర్ ఆధ్వర్యంలో 74 మంది పోలీస్ సిబ్బందితో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. 10 అనుమతి లేని వాహనాలు, మందు సీసాలు, బీరు సీసాలు, 200 కేజీల నల్లబెల్లం, 500 లీటర్ల బెల్లం పానకాన్ని స్వాధీన పర్చుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి తీరు మార్చడానికే ప్రభుత్వం మనలో మార్పు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వ నిషేధిత వ్యాపారాలైన గంజాయి, గుట్కా, రేషన్ బియ్యం, నాటు సారా తయారీ అమ్మకం లాంటి వ్యాపారాలు చేయొద్దన్నారు. ఈ ప్రాంతాలలో ఎవరైన ఇటువంటి అక్రమ వ్యాపారాలకు పాల్పడితే పోలీసువారికి తెలియచేయాలన్నారు. వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. పిడి యాక్టు కేసు నమోదైతే వారికి బెయిల్ రాకపోవడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులుగా నిలిచిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భరత్ కుమార్, కిషన్, వెంకన్న, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# మాజీ మండల సమితి అధ్యక్షులు మృతి

## - కుటుంబ సభ్యులను ఓదార్చిన మంత్రి సత్యవతి

## - ఎమ్మెల్యే శంకర్ నాయక్, ఇతర రాజకీయ ప్రముఖులు

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:**

ఈ ప్రాంతంలో తన వంతు బాధ్యతగా జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో బాబునాయక్ తండాకు చెందిన ధరావత్ లచ్చిరాం నాయక్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులుగా ప్రజలకు ఎంతో సేవలందించిన గొప్ప వ్యక్తి అని, టిటిడి హతిరాం భవాజి మట్ మాజీ చైర్మన్ ధరావత్ లచ్చిరాం నాయక్ మృతి చెందడం తీరని లోటని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అలాగే ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్‌తో పాటు వివిధ రాజకీయ ప్రముఖులు ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.



# మృతుని కుటుంబ సభ్యులకు భీమా చెక్ పంపిణీ

**మహబూబాబాద్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:**

ఇటీవల అనారోగ్యంతో జిల్లా కేంద్రంలోని గూడూరు మండల కేంద్రం 108 వాహనం డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మణ్ కుటుంబ సభ్యులకు




ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ మరియు ఎగ్జిక్యూటివ్ మేనేజర్ హరీష్‌తో కలిసి భీమా చెక్‌ను బుధవారం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరీష్ మాట్లాడుతూ జివికె ఎమ్రీ సంస్థలో 108 వాహనం డ్రైవర్‌గా ఎంతోమంది ప్రాణాలు రక్షించాడని ఆయన మరణం వారి కుటుంబానికి తీరని లోటని అన్నారు. వారి కుటుంబ సభ్యులలో అర్హత కలిగిన వారికి ఉద్యోగ అవకాశం కలి ్పంచడానికి ప్రయత్నిస్తామని, అదే విధంగా వారి కుటుంబ సభ్యులకు ఎళ్లవేళలా అండగా ఉంటామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా 108 అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అటవీ సంరక్షణ నియమాలను రద్దు చేయాలి

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:**

పోడు భూములను సాగు చేసుకుంటున్న రైతులకు వ్యతిరేకంగా ప్రభుత్వాలు తీసుకువచ్చిన అటవీ సంరక్షణ నియమాలను రద్దు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కె. బాబన్న అన్నారు. బుధవారం మండలంలోని సండ్రాలగూడెం గ్రామంలో ఈ నెల 29న జిల్లాలోని పాకాల కొత్తగూడలో జరిగే సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగాల పల్లి లింగన్న, పెంటయ్య, రేక శ్రీను, రమేష్, సూరయ్య, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.



# మహాసభను జయప్రదం చేయాలి

**మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:**



హమాలీల హక్కుల సాధన కోసం ఈ నెల 31న యాదాద్రి భువనగరి జిల్లా ఆలేరు పట్టణంలో జరిగే తెలంగాణ ప్రగతిశీల హమాలీ మిల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర 3వమహాసభను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు పార్వత కోటేష్ కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బచ్చలకూరి సురేష్, గుర్రాల శ్రీనివాస్, కోడి లింగన్న, మారగానికృష్ణ, నునావత్ వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి

**గార్ల, అక్టోబర్26 ప్రభాతవార్త:**

ఎంచుకున్న లక్ష్యం దిశగా కష్టపడి చదువుకొని ఉన్నతస్థాయికి ఎదిగి కన్నతల్లిదండ్రుల కలలను సాకార ం చేయాలని ఎంపిపి మూడ్ శివాజీచౌహన్ అన్నారు. మండల పరిధి గోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో ఉపాధ్యాయ బృందం ఆర్ధిక సహకారంతో 75మంది విద్యార్థులకు బుధవారం ఏర్పాటు చేసిన టై,బెల్టు, బ్యాడ్జీల పంపిణి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని సర్పంచ్ భూక్య భారతితో కలిసి విద్యార్థులకు పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలో నిరుపేద విద్యార్థులను విద్యలో ప్రోత్స హించడానికి ఉపాధ్యాయులు మెరుగైన విద్యను అందించడమే కాక ఆర్ధి క సంబందమైన ప్రోత్స హకాలు అందించడం ఉపాధ్యాయులను అభినందించదగ్గ విషయమన్నారు. సహకరించే గుణం గల ఉపాధ్యాయ బృందంను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎంసి చైర్‌పర్స న్ జి.అరుణ, ప్రధానోపాధ్యాయులు మోకాళ్ళ రామచంద్రు, గ్రామపెద్దలు, దాత చింతల ఉపేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులున్నారు.






# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధియే లక్ష్యంగా తెరాస ప్రభుత్వం

**గార్ల, అక్టోబర్26 ప్రభాతవార్త:**

పాఠశాలల బలోపేతానికే కాక విద్యార్థులకు మెరుగైన విద్యను అవలంభించడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మన ఊరు–



మనబడి పథకంతో ఎంతగానో అభివృద్ధి సహకరిస్తాయని ఎంపిపి మూడ్ శివాజీచౌహన్, సర్పంచ్ భూక్య భారతి అన్నారు. మన ఊరు– మనబడి పథకంలో భాగంగా మంజూరైన 37లక్షల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన మండల పరిధి గోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతుల నిర్మాణానికి వారు ముఖ్య అతిధులుగా పాల్గొని భూమిపూజ చేసి పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు విద్యార్థుల బంగారు భవితానికి తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల మరింత బలోపేతానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎంసి చైర్‌పర్స న్ జి.అరుణ, ప్రధానోపాధ్యాయులు మోకాళ్ళ రామచంద్రు, గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు, తదితరులున్నారు.

# గడ్డిమందును సేవించి అస్వస్థకు గురైన చిన్నారులు

**గార్ల, అక్టోబర్26 ప్రభాతవార్త:**

తెలిసి తెలియక బలంటానిక్‌గా భావించి ఇంట్లో ఉన్న క్రిమిసంహారక మందును సేవించి అస్వస్థకు గురైన చిన్నారులను అంబులెన్స్‌లో తరలించిన సంఘటన మండల పరిధిలోని ముత్తితండా గ్రామంలో బుధవారం జరిగింది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ముత్తితండా గ్రామంలోని గుగులోత్ నగేష్ కళ్యాణి దంపతులు రోజులాగే వ్యవసాయ పనులకు వెళ్ళగా కుమారులు చంద్రహాస్, నిఖిల్ ఇంట్లో ఆటలాడుకుంటు ఇంట్లో ఉన్న పురుగు మందుల డబ్బాను చూసి పురుగు మందుల డబ్బాఅని తెలియక బలం టానిక్ అనుకొని ఒకరికొకరు తాగించుకున్నట్లు వ్యవసాయ పనులను ముగించుకొని ఇంటికి రాగానే పురుగు మందుల డబ్బా కిందపడి ఉండగా చూసి పిల్లలను అడగగా అలా బదులు సమాదానం ఇచ్చినట్లు వారు తెలిపారు. వెంటనే హుటాహుటీన మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకరాగా వైద్యులు పరిక్షించి వెంటనే అంబులెన్స్‌లో మెరుగైన వైద్యం కోసం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

# రాహుల్‌గాంధీ పాదయాత్ర కమిటీ సభ్యులుగా చందుర్తి జడ్పిటిసి

**చందుర్తి, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ గురువారం నుండి చేపట్టే పాదయాత్ర కమిటీ సభ్యులుగా చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్ నియామకమయ్యారు. రాహుల్ గాంధీ పాదయాత్ర అకామిడేషన్ కమిటీ సభ్యులుగా 27 మందితో కమిటీని వేయగా ఇందులో చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్ సిరిసిల్ల నుంచి నియామకం అయ్యారు. రాహుల్ గాంధీ పాదయాత్ర విజయవంతం కోసం హైదరాబాద్ గాంధీభవన్‌లో మమాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు అధ్యక్షతన అకామిడేషన్ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా జడ్పిటిసి నాగం కుమార్ మాట్లాడుతూ 12 రోజుల పాటు తెలంగాణలో జరిగే రాహుల్‌గాంధీ పాదయాత్ర విజయవంతం కోసం తనను రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి అకామిడేషన్ కమిటీ సభ్యులుగా నియమించడం పట్ల కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.

# యూత్ కాంగ్రేస్ మండల అధ్యక్షులుగా అశోక్

నెల్లికుదురు,అక్టోబర్ 26,ప్రభాతవార్త

మండల యూత్ కాంగ్రేస్ అధ్యక్షులుగా మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన గోగుల అశోక్‌ను నియమించినట్లు జిల్లా యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు అయ్యప్పరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రేస్ మండల అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ... తెలంగాణ పిసిసి ఆదేశాల మేరకు కాంగ్రేస్ రాష్ట్ర యూత్ అధ్యక్షులు శివసేనారెడ్డి సహకారంతో జిల్లా అధ్యక్షులు అయ్యప్పరెడ్డి నియామక పత్రాన్ని అందచేశాం న్నారు. మండలంలో కాంగ్రేస్‌పార్టీ బలోపేతానికి యూత్ విభాగం పక్షాన ఆహర్నిషలు కృషిచేస్తామన్నారు. తన నియమకానికి సహకరించిన కాంగ్రేస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు సత యపాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అశోక్, నాయకులు కాసం లక్ష్మారెడ్డి, వెంకటేశ్వర్లు ,బాలాజీ నాయక్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు.



# మునుగోడులో తెరాస అభ్యర్థి గెలుపుఖాయం

నెల్లికుదురు,అక్టోబర్ 26,ప్రభాతవార్త



మునుగోడు ఉపఎన్నికల్లో తెరాస అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి బారీ మేజారీటితో గెలువడం ఖాయమని తొర్రూరు ఎఎంసీ మాజీ వైస్ చైర్మెన్ జిలుకర యాలాద్రీ అనా న్నరు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.. ..తెరాస పార్టీ పిలుపులో బాగంగా తమవంతు ప్రయత్నంగా ఇటీవల మునుగోడులో నల్లగొండ ఎమ్మెల్యే కంచెర్ల గోపాల్‌రెడ్డితో కలిసి తెరాస అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడి గెలుపుకై ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం చేశామన్నారు. ముఖ్యమంత్రి తెలంగాణలో ప్రవేశపెడ్తున్న వివిద సంక్షేమ పథకాలతో మునుగోడులో తెరాస అభ్యర్థి గెలువడం నల్లేరుమీద నడుకలాంటిదే అన్నారు. ఈ కార్యక్రమంలో తమతోపాటు మండలంలోని బడితండ సర్పంచ్ గుగులోతు నరేష్‌తోపాటు పలువురు పాలొ గ్నన్నట్లు తెలిపారు.

# పశువులకు టీకాలు వేయించుకోవాలి

దంతాలపల్లి,అక్టోబర్ 26, ప్రభాతవార్త

రైతులు తప్పనిసరిగా పశువులకు వ్యాధి నిర్మూలన కోసం టీకాలు వేయించుకోవాలని మండల పశువైద్యాధికారి వినోద్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామ శివారు వాల్యాతండా గ్రామ పంచాయితీ పరిధిలో పశువులకు ల్యాంపు వ్యాధి సోకకుండా ఉండేందుకు పశు వైద్య శిభిరాన్ని ఏర్పాటుచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పశువులకు ఎలాంటి వ్యాధి లక్షణాలు ఉన్న వెంటనే పశు వైద్యులను సంప్రదించి వైద్యం చేయించాలని సూచించారు. అదేవిధంగా గ్రామాలలో పశువులకు సీజనల్‌గా వ్యాధులు సోకే అవకాశం ఉన్నది. కావున రైతులు వారి పశువులను ఎప్పటికప్పుడు పరిశీలించి వ్యాధి సోకకుండా ముందస్తుగా టీకాలు వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బర్మా నాయక్, ఎంపీటీసి సురేందర్ రెడ్డి, పశు వైద్యులు వినయ్ కుమార్, మధు, తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా సీఎం సహాయనిధి

పెద్దవంగర,అక్టోబర్ 26,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమానికి పూర్తి భరోసానిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వామని మండల అధ్యక్షుడు ఈదరు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటి చైర్మన్ రామచంద్రయ్య శర్మలు తెలిపారు



. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఏడుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ. 2లక్షల90వేల5వందల విలువగల చెక్కులను గ్రామాల వారిగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు నేహ్రూనాయక్, మాజీ ఎఎంసీ చైర్మన్ సోమనర్శింహరెడ్డి, మండల పార్టీ ఉపాధ్యాక్షుడు బానోతు వెంకన్న నాయక్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, నాయకులు రాజు యాదవ్, దుంపల సమ్మయ్య, నీలం సోమయ్య, వెంకట్‌రెడ్డి, వెంకన్న ,కృష ణమూర్తి, అనాపురం రవి, ముజీబుద్దిన్, వెంకట్రామయ్య, రమేష్, వీరారెడ్డి, చంద్రశేఖర్, శ్రీరాం రాము, సర్పంచ్‌లు చింతల భాస్కర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గంగాధర్, నవీన్, సమ్మయ్య, ఉపేందర్ ,యాకయ్య, అశోక్, గాజుల ప్రసాద్, ఎర్ర వెంకన్న, వేణు తదితరులు పాల్గోన్నారు.

# మహిళ సంఘ భవనానికి స్థల వితరణ

పెద్దవంగర,అక్టోబర్ 26,ప్రభాతవార్త

మండలంలోని కొరిపల్లి గ్రామానికి చెందిన మండల పార్టీ సంయుక్త



కార్యదర్శి మంచినిళ్ల నవీన్‌కుమార్ తన తండ్రి కీ.శే.వెంకయ్య జ్ఞాపకార్థం 1గుంట స్థలాన్ని ధానం చేశారు. ఈ మేరకు స్థలానికి సంబంధించిన పత్రాన్ని సర్పంచ్ గాజుల శోభ చేతుల మీదుగా గ్రామ సమైక్య మహిళ సంఘ సభ్యులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్దిని దృష్టిలో పెట్టుకుని నవీన్ గ్రామంలో ఉన్నా విలువైన స్థలాన్ని దానమివ్వడం అభినందనీయమన్నారు. ఈ స్థలంలో మహిళ సంఘ భవన నిర్మాణానికి ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మహిళలు ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ మెంబర్ ముజీబుద్దిన్, సీసీ చంద్రరెడ్డి, మహిళ సంఘ గ్రామ అధ్యక్షురాలు నాగమణి, కార్యదర్శి రాణి, సభ్యులు కామున్నిస భేగం, వార్డు సభ్యులు ప్రభాకర్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు క్రిష్ణరెడ్డి, పాల్గోన్నారు.

# దళితులందరికీ దళితబంధు అందజేయాలని చేస్తున్న ధర్నాను విజయవంతం చేయాలి

## - సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు

తంగళపల్లి, ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు జిల్లా వ్యాప్తంగా దళితులందరికీ దళితబంధు అమలు చేయాలని ఈ నెల 31వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని తంగళపల్లి మండల కేంద్రంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు జిల్లా దళితులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులను ఆర్థికంగా అభివృద్ధి చేయడం కోసం తెలంగాణ ప్రభుత్వం ఒక్కొక్క కుటుంబానికి 10 లక్షల రూపాయల దళితబంధును ఇస్తానని హుజురాబాద్‌లో జరిగిన ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని లక్షలాది దళిత సామాజిక వర్గం ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని అన్నారు. ముఖ్యంగా కేటిఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో 20 వేల దళిత కుటుంబాలు ఉన్నాయని, దళితులందరికీ దళితబంధును అమలు చేయాలని డిమాండ్ చేశారు. తద్వారా దళిత పేదలను దరిద్రం, పేదరికం నుంచి విముక్తి చేయడానికి దళితబంధు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

# తొర్రూరు వార్త

# మునుగోడు ఎన్నికల ప్రచారంలో సిరిసిల్ల యువజన కాంగ్రెస్ నాయకులు

తంగళపల్లి, ప్రభాతవార్త :



టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు సిరిసిల్ల యువజన కాంగ్రెస్ నాయకులు మునుగోడు ఎన్నికల ప్రచారానికి తరలివెళ్లారు. మునుగోడు ఎన్నికల ప్రచారంలో భాగంగా కేకే మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతికి మద్దతుగా చండూర్ మండలం కొండాపూర్ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఇక్కడ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మునిగెల రాజు, వీర్నపల్లి మండల అధ్యక్షుడు బొంగు తిరుపతి, ఆరెపల్లి బాలు, ఎడ్ల తిరుపతి, భాను, వినోద్ తదితరులు ఉన్నారు.

# పోస్ట్ ఆఫీస్ ప్రమాద భీమాను సద్వినియోగం చేసుకోవాలి

చందుర్తి, ప్రభాతవార్త :

పోస్ట్ ఆఫీసు ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన సురక్షక ప్రమాద భీమాను సద్వినియోగం చేసుకోవాలని చందుర్తి మండలం మూడపల్లి గ్రామ సర్పంచ్ చిలుక అంజిబాబు అన్నారు. మూడపల్లి గ్రామంలో రైతు వేదికలో బుధవారం 18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాలలోపు వారికి ప్రమాద భీమా ఇన్సూరెన్స్ చేయించారు. ప్రతిఒక్కరూ 399 రూపాయలు చెల్లించి 10 లక్షల ప్రమాద భీమా పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం సిబ్బంది, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జన్‌నెక్స్ విద్యార్థులు

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త

విద్యార్థులకు క్రీడల పట్ల అవగాహన పెంచాలని, వారికి కావాల్సిన వనరులను కల్పించాలని తద్వారా ఘనవిజయాలు సాదింపజేయవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థ అధినేత డా: వి నరేందర్‌రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్‌నెక్స్ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ డబుల్స్ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటుచేసినటువంటి ప్రత్యేక అభినందన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు పాటశాలలో వివిధ క్రీడలలో నిష్ణాతులైన వ్యాయామా ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వివిధ పోటీలకు ఎంపిక చేస్తున్నామని తెలిపారు.

# 108 ఉద్యోగి కుటుంబానికి బీమా చెక్కు అందజేత

*గూడూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త*

గూడూరు 108 అంబులెన్స్‌లో డ్రైవర్‌గా పని చేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన ఉద్యోగి వక్కెల్లి లక్ష్మణ్ కుటుంబ సభ్యులకు బుధవారం బీమా



చెక్కు అందజేసారు. డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మణ్ ఏప్రిల్ 15న మృతి చెందగా అతనికి రావాల్సిన రూ.5 లక్షల బీమా చెక్కును ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ చేతుల మీదుగా మృతుడి భార్యకు అందజేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లక్ష్మణ్ అంబులెన్స్ డ్రైవర్‌గా ప్రశంసనీయమైన సేవలు అందించారని, వారి కుటుంబానికి సంస్థ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి వారి అర్హతను బట్టి ఉద్యోగం ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్స్‌గ్యూటివ్ మేనేజర్ వద్ది హరీష్‌తో పాటు 108 జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శిథిలావస్థకు చేరుకున్న కళాశాల వసతి గృహాన్ని తొలగించాలి

## నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలి

*కొత్తగూడ అక్టోబర్ 26 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో శిథిలావస్థకు చేరుకున్న బాయ్స్ కళాశాల వసతి గృహాన్ని తొలగించి నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలనిఎస్ఎఫ్ఐ




మహబూబాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అంబెద్కర్ సెంటర్ ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాయి కుమార్ మాట్లాడుతూ బాయ్స్ కళాశాల వసతి గృహం శిథిలావస్థకు చేరుకుందని,దీంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎక్కడెక్కడో పెచ్చులుడుతూ వర్షం వస్తే నీరు కురుస్తుండడంతో విద్యార్థులు అరచేతిలో ప్రాణం పెట్టుకొని చదువుకోవాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. వెంటనే నూతన కళాశాల వసతి గృహం ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి గుగులోతు సూర్యప్రకాశ్,సహాయ కార్యదర్శి బానోతు సింహాద్రి, మండల నాయకులు లింగన్న,వేణు,మాధవ్, తరుణ్,సందీప్, దీక్షిత్, మహేందర్,విష్ణు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సైనగేష్ ఉత్తమ అవార్డు

*కొత్తగూడ అక్టోబర్ 26 ప్రభాతవార్త*

కొత్తగూడ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న నగేష్‌కు తమ విధులలో ఉత్తమ ప్రతిభ కనబర్చి తనకంటూ ఓ ముద్ర వేసుకున్నందున మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఐపీఎస్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.




# వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్

*వేములవాడరూరల్, ప్రభాతవార్త :*

అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా వేములవాడ రూరల్




పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల జ్ఞాపకార్థం జరిగే వారోత్సవాలలో భాగంగా ఓపెన్ హౌస్ నిర్వహించి విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లో నిర్వహించే కార్యకలాపాలు ముఖ్యంగా రిసెప్షన్, రికార్డ్స్, టెక్నాలజీ, వైర్‌లెస్ సెట్, స్టేషన్ రైటర్, సెక్షన్ ఇంచార్జి, బ్లూ కోల్ట్స్, డయల్ 100 విధుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లు లక్‌పతి, మల్లయ్య, కానిస్టేబుల్‌లు శంకర్, రాజశేఖర్, తిరుపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

*చందుర్తి, ప్రభాతవార్త :*



పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా చందుర్తి పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక కస్తూర్బా గాంధీ విద్యార్థులతో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో పోలీసులు విధులు, నేరాలు జరిగినప్పుడు కేసులు నమోదు చేసే పద్ధతి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మునుగోడు ఎన్నికల ప్రచారంలో టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు

*తంగళ్లపల్లి, ప్రభాతవార్త :*

మునుగోడు నియోజకవర్గం గట్టుప్పల్ గ్రామంలో ప్రతి గడపకు తిరుగుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ బలపరిచిన అభ్యర్థి కోసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయం కోసం తంగళపల్లి మండలం చీర్లవంచ గ్రామానికి చెందిన జక్కుల నాగరాజు ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను నాగరాజు కోరుతున్నారు.










# శివాలయంలో ఆకాశ దీపోత్సవం

*గూడూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త*



పవిత్ర కార్తీక మాస ప్రారంభాన్ని పురస్కరించుకొని బుధవారం గూడూరులోని సనాతన శివాలయంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఆరోజు ఉదయం నుండే ఆలయానికి తరలివచ్చిన భక్తులు శివపార్వతులను పూజించుకొని ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మారుమోగిపోయింది. కార్తీకమాస ప్రారంభ సూచకంగా అదే రోజు రాత్రి ఆలయంలోని ధ్వజస్థంభం వద్ద ఆకాశ దిపోత్సవ వేడుకను కన్నుల పండుగగా నిర్వహించారు. ఆలయంలో ఈ మాసాంతం వరకు నిత్య పూజల నిర్వహణతో పాటు ఆకాశ దిపాన్ని ఎగురవేయడం కూడా చేస్తారు. మధ్యలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక ఉత్సవాలను నిర్వహించడం గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ ఆనవాయితీగా వస్తున్నది. ఇదే క్రమంలో ఈ సంవత్సరం కూడా కార్తీక పౌర్ణమి వేడుకలను ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. ఆరోజు ఆలయ ప్రాంగణంలో దీపాలను వెలిగించడంతో పాటు స్వామి వారి కళ్యాణోత్సవం, జ్వాలా తోరణం వేడుకలను నిర్వహిస్తారు. శివాలయంలో బుధవారం నిర్వహించిన కార్తీక మాస ప్రారంభోత్సవ వేడుకల్లో ఆలయ అర్చకులతో పాటు ఆలయ కమిటీ ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

# రుణాలు సక్రమంగా తిరిగి చెల్లించాలి

*గూడూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త*

వివిధ అవసరాల నిమిత్తం బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాలను తిరిగి




సకాలంలో చెల్లించాలని, తద్వారా బ్యాంకు సేవలను మరింత విస్తృత పరచే అవకాశం ఉంటుందని గూడూరు యూనియన్ బ్యాంక్ మేనేజర్ బన్సీలాల్ అన్నారు. మండలంలోని అప్పరాజుపల్లి గ్రామంలో బుధవారం బ్యాంక్‌శాఖ ఆధ్వర్యంలో కృషి పాఠశాల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామానికి చెందిన రైతులు, మహిళా పొదుపు సంఘాలకు రుణ సహాయం అందించడం జరిగిందన్నారు. పొదుపు సంఘాల మహిళలు తాము తీసుకున్న అప్పులను సకాలంలో తిరిగి చెల్లిస్తే మళ్లీ ఒక్కొక్క సభ్యురాలు రూ.లక్ష చొప్పున రుణం పొందే అవకాశం ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రవేశ పెట్టిన బ్యాంకు బీమా పథకాల గురించి, ముద్ర రుణాల గురించి, సైబర్ నేరాల గురించి గ్రామస్తులకు ఈ సందర్భంగా అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయశ్రీ, అమరేందర్‌రెడ్డి, జయపాల్, బ్యాంకు సిబ్బంది, బిజినెస్ కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

ళ్కి రావడం ఖాయమన్నారు.

# పద్మశాలీలను కించపరిచిన ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి

*చందుర్తి, ప్రభాతవార్త :*

మునుగోడు ఉప ఎన్నికలలో భాగంగా చౌటపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన వరంగల్ ఎమ్మెల్యే నరేందర్ పద్మశాలి నేత కార్మికుడు సత్యం ఇంటిలో ప్రచారం చేస్తూ మా కులదైవమైన మగ్గం మీద దురహంకారంతో కాలు పెట్టిన ఎమ్మెల్యే నరేందర్ పద్మశాలీలకు క్షమాపణ చెప్పాలని చందుర్తి మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలుక పెంటయ్య

# ప్రమాదమని తెలిసినా పట్టించుకోని ట్రాన్స్‌కో

## ఒకే పోల్‌పై రెండు ఫీడర్లు
## లక్ష్మీదేవిపేటలో భయంతో ప్రజలు





**వెంకటాపూర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రమాదం జరిగి ప్రాణాలు పోయే పరిస్థితి నెలకొంది. ప్రాణాపాయం అని తెలిసినా అధికారులు పట్టించుకోకపోవడం పట్ల గ్రామస్థులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. వివరాలలోకి వెళితే.., లక్ష్మీదేవిపేట గ్రామంలోని బుడిగజంగాల కాలనీలో వెంకటాపూర్, చెల్పూర్ ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ప్రక్కన గల ఒకే పోల్ పై రెండు ఫీడర్‌లు వెళుతున్నాయి. ఈ రెండు ఫీడర్ల వైర్లు అతి సమీపంలో ఉండటంతో ఏ క్షణాన ప్రమాదం జరుగుతుందోనని కాలనీ వాసులు బిక్కు బిక్కు మంటున్నారు. ఒకే పోల్ పై నుండి నల్లగుంట గ్రామానికి వెళ్లే ఫీడర్, రైస్ మిల్లుకు వెళ్లే ఎక్స్‌ప్రెస్ ఫీడర్‌లు ఉన్నాయి. ఈ వైర్లు రోడ్డుపై నుండి క్రాస్ అవుతుండటం, వైర్లు కిందికి ఉండటంతో ఈ రహదారి గుండా వెళ్లే లోడ్‌తో కూడుకున్న వాహనాలు వైర్లకు తగిలి ప్రమాదం జరిగే అవకాశం సైతం లేకపోలేదు. గతంలో ఇదే గ్రామంలోని పూసవేర్ల పల్లిలో రెండు ఫీడర్ల కారణంగా ఒకరు విద్యుత్ షాక్‌కు గురై ప్రాణాపాయం నుండి బయట పడ్డారు. ట్రాన్స్‌కో అధికారులకు ఎన్నిసార్లు తెలిపినా పట్టించుకోవడం లేదని ప్రజలు పేర్కొన్నారు. ఇప్పటికైనా ట్రాన్స్‌కో ఉన్నతాధికారులు స్పందించి వెంటనే రెండు ఫీడర్‌లను వేర్వేరు స్తంభాలపై ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# రామప్పను సందర్శించిన చైనా దేశస్థులు



**వెంకటాపూర్, అక్టోబర్ 26, ప్రభాతవార్త :**
ప్రపంచ ప్రసిద్ధిగాంచిన రామప్ప దేవాలయాన్ని చైనా, మలేషియా దేశస్థులు బుధవారం సందర్శించారు. దేవాలయంలోని మూలా విరాట్ శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ గైడ్ గోరంట్ల విజయ్ ద్వారా ఆలయ శిల్ప సంపదను, ప్రాశస్త్యంను తెలుసుకున్నారు. రామప్ప దేవాలయంలోని అబ్బురపరిచే శిల్పాలను తమ కెమెరాల్లో బంధించుకున్నారు.

# ఆర్‌టీసీ ఆదాయం పెంచేందుకు చర్యలు

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:**
ఆర్‌టీసీ ఆదాయం పెంచేందుకు తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో ఆర్‌టీసీ ఆదాయం పెంచేందుకు చేపట్టవలసిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్‌టీసీ ఆదాయం పెంచేందుకు చేపట్టవలసిన చర్యలపై సమీక్షిస్తూ ముందుగా ఓవర్‌లోడు నియంత్రణ చేపట్టాలని నిబంధనలకు అనుగుణంగా పాటించని వాహనాలపై చర్యలు తీసుకోవాలన్నారు. రవాణాశాఖ, పోలీస్‌శాఖ అధికారులు ఆర్‌టీసీ అధికారులతో సంయుక్తంగా దాడులు నిర్వహించాలని ఆదేశించారు. ఆర్‌టీసీ అధికారులు కూడా బస్టాండ్లను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. జనగామ, నర్మెట బస్టాండ్లలో రోడ్లను సరి చేయించాలన్నారు. అలాగే ప్రజల సౌకర్యాలను దృష్టిలో పెట్టుకుని అందుకు అనుగుణంగా బస్సులు నడపాలన్నారు. ఆర్‌టీసీ సంస్థ ఆదాయం పెంచేందుకు పలుమార్గాలు అవలంభించాలని, ప్రయాణం శ్రేయస్కరమని ప్రజలకు అర్థమయ్యేలా తెలియచేయాలన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని స్టేషన్‌ఘన్‌పూర్ మండలం చాగల్లు వద్ద బస్‌షెల్టర్ ఏర్పాటుకు స్థలం కేటాయింపుకు చర్యలు తీసుకుంటామన్నారు. సమీక్ష సమావేశంలో ఏసీపీ దేవేందర్‌రెడ్డి, రవాణాశాఖ అధికారి శ్రీనివాసరావు, ఆర్‌టీసీ రీజినల్ మేనేజర్ శ్రీదేవి, జనగామ బస్‌డిపో మేనేజర్ జ్యోత్స్న పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో
# సూరిపల్లి విద్యార్థుల ప్రతిభ



**నెక్కొండ, అక్టోబర్ 26, ప్రభాతవార్త**
మండలంలోని సూరిపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు కరీంనగర్ జిల్లాలో నిర్వహించిన ఖోఖో పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిరు. బాలికల విభాగంలో బీ.సీతా, మూడు జానకి, దొమ్మటి అనిత, మూడు నవ్యలు మూడో స్థానం సాధించారు. వారిలో మూడు జానకి దొమ్మటి అనితలు జాతీయ స్థాయికి ఎంపికైనారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, నెక్కొండ, చెన్నారావుపేట మండల ప్రధానోపాధ్యాయులు ఉంద్రాతి సృజన్‌తేజా, తెలిపారు. ఈ జాతీయ స్థాయి పోటీలు మహారాష్ట్ర లోని సతారలో జరుగుతాయని పీఈటీ కోట రాంబాబు తెలిపారు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులు ఖర్చుల నిమిత్తం లింగతిరి గ్రామస్తులు సురేష్‌రావు ఐదు వేల రూపాయలను అందించినట్లు పీఈటీ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిషర్ట్స్ అందించిన చెంగల మొగిళయ్య, ఎస్ఎంసీ చైర్మన్ పర్కాల వెంకటమల్లు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, దేవేందర్, ప్రమోద్, జోగయ్య, రమేష్, శాంతవతిలక్ష్మి, సారంగపాణి, బాబు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సమీకృతి జిల్లా కార్యాలయ ముగింపు పనులను త్వరిత గతిన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కె. శశాంక



**మహబూబాబాద్, ప్రభాతవార్త:** సమీకృతి జిల్లా కార్యాలయ ముగింపు పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సాలార్‌తండలో నూతనంగా నిర్మాణమవుతున్న కలెక్టరేట్ భవన సముదాయ పనులను తనిఖీ చేశారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ ముగింపు పనులను స్వయం పరిశీలించి పెయింటింగ్ పనులపై పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా విద్యుత్, డ్రైనేజీ, నీటి సరఫరా, పార్కింగ్ పనులలో ఎటువంటి సమస్యలు లేకుండా పూర్తి స్థాయిలో పనులను మరోసారి సరిచూసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖాధికారి సన్యాసయ్య, అధికారులు తనేశ్వర్, రాజేందర్, కాంట్రాక్టర్, తదితరులు పాల్గొన్నారు.

# గేట్‌వాల్ వేశారు.. పైకప్పు మరిచారు..

**దుగ్గొండి, అక్టోబర్ 26, ప్రభాతవార్త**
మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో జక్కుల బిట్లు అనే బాలుడు సైకిల్ తొక్కుకుంటూ వెళుతున్నాడు. కరెట్లపల్లి సక్కుబాయి ఇంటిపక్కన గేటువాలు వేశారు. గ్రామంలోకి నీరు ఈ గేటు వాల్ నుండి వెళుతుంది. బాలుడు సైకిల్ తొక్కుకుంటూ వెళుతూ ప్రమాధవశాత్తు గేట్‌వాల్‌లో పడిపోయాడు. చల్లా రాజు గ్రామంలోకి వెళుతున్న క్రమంలో బాలుడు సైకిల్‌తో గేట్‌వాల్‌లో పడిపోయాడు. గమణించిన రాజు బాలుడిని పైకి తీశారు. ప్రమాధాలు జరగకుండా గేటువాలు పై కప్పు వేసి ప్రజలను కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రభాతవార్త ఎంపిడివో కృష్ణ ప్రసాద్‌ను వివరణ కోరగా గేట్‌వాల్ పైకప్పును త్వరగా వేయించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.



# వీధి వ్యాపారులకు రుణాలు అందించాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న నగర కమీషనర్

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**
గ్రేటర్ వరంగల్ మహానగరంలో ప్రత్యేకంగా డ్రైవ్ చేపట్టి వీధి వ్యాపారులకు రుణాలు అందజేయనున్నట్లు బల్దియా కమీషనర్ ప్రావీణ్య తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కమీషనర్‌లు, అధికారులతో సీడీఎంఏ కార్యాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో నగర కమీషనర్ ప్రావీణ్యలు పాల్గొన్నారు.

ఈ సందర్భగా కమీషనర్ ప్రావీణ్య మాట్లాడుతూ వీధి వ్యాపారుల సంక్షేమ కొరకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి మంజూరైన రుణాలను వారంలోగా అందజేయనున్నట్లు రాష్ట్రం వ్యాప్తంగా ఇప్పటివరకు 61% బ్యాంక్ లింకేజీలు పూర్తి చేసినట్లు కమీషనర్ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ రవీందర్ యాదవ్, సీఎంహెచ్ఓ డాక్టర్ జ్ఞానేశ్వర్, సీ.హెచ్.ఓ శ్రీనివాసరావు, సెక్రటరీ విజయలక్ష్మి, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, డిప్యూటీ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఈఈలు బీఎల్ శ్రీనివాసరావు, సంజయ్ కుమార్, శ్రీనివాస్, రమేష్, డీఎంసీలు రజిత, రాణి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

